www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శనివారం

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 02, మార్చి 2024

సంపుటి: 5 సంచిక: 283, పేజీలు: 12, వెల: రూ.5/-

బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు
కావలెను
తెలంగాణ రాష్ట్రంలో వెలుతురు తెలుగు దిన పత్రిక,
యందు పని చేయుటకు బ్యూరోలు,
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
86398 40328
రంగారెడ్డి, వికారబాద్, మేడ్చల్, హైదరాబాద్, నల్లగొండ,
సూర్యపేట, యాదాద్రి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట.
జిల్లా కేంద్రాల్లో ఉండి పనిచేసేవారికి ప్రాధాన్యత



## బిఆర్ఎస్‌కు మరో ఎంపి షాక్

- బిజెపిలో చేరిన జహీరాబాద్ ఎంపి పాటిల్

**న్యూఢిల్లీ,మార్చి1(వెలుతురు):** పార్లమెంట్ ఎన్నికల ముంగిట బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. గులాబీ పార్టీకు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ రాజీనామా చేశారు. ఇప్పటికే నాగర్ కర్నూలు ఎంపి రాములు బిజెపిలో చేరారు. తాజాగా మరో ఎంపి చేరారు. ఢిల్లీలోని బీజేపీ జాతీయ కార్యాలయంలో కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సమక్షంలో ఎంపీ బీబీ పాటిల్ కాషాయ కండువా కప్పుకున్నారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు

మిగతా.. 2లో

## దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయ్

- నేను నల్లగొండలో రాజీనామా చేసి వస్తా
- బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి సవాల్
- అవినీతి డబ్బుతో గెలిచిన అహంకారంలో కెటిఆర్
- మీడియా సమావేశంలో మంత్రుల విమర్శలు

**హైదరాబాద్, మార్చి1 (వెలుతురు):** మల్కాజిగిరిలో పోటీ చేసి గెలవాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ సిఎం రేవంత్ రెడ్డికి చేసిన సవాల్‌పై రాష్ట్రమంత్రులు ఘాటు స్పందించారు. దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయి.. మాల ఎవరో ఒకరు పోటీ చేస్తారని



మిగతా.. 2లో

## ఒక్క పిల్లర్ కుంగితే ఇంత రాద్ధాంతమా?

### మాపై పగ తీర్చుకోండి.. కానీ రైతులకు నీళ్లివ్వండి

- కాళేశ్వరం వంద అంకాల్లో మేడిగడ్డ ఒకటి
- చిన్న సమస్యను పెద్దదిగా చూపుతున్నారు
- ప్రాజెక్టే నిష్ఫలమైనట్లు ప్రచారం చేస్తున్నారు
- మరమ్మతులు చేసి నీళ్లివ్వొచ్చని ఇంజనీర్లు
- చెప్తున్నా సర్కార్ పట్టించుకోవట్లే: కేటీఆర్
- కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని
- రేవంత్ కుట్ర: హరీశ్‌రావు
- బీఆర్ఎస్ 'చలో మేడిగడ్డ'లో ఉద్రిక్తత
- గేటును తోసి దూసుకొచ్చిన కార్యకర్తలు
- కేటీఆర్ బృందానికి కాంగ్రెస్ నిరసన సెగ



**హైదరాబాద్, మార్చి 1 (వెలుతురు):** "కాళేశ్వరం అంటే మేడిగడ్డ బ్యారేజీ మాత్రమే కాదు. వంద అంకాలతో కూడుకున్న మహోన్నత ప్రాజెక్టు. ఒక్క పిల్లర్ కుంగితేనే కాంగ్రెసోళ్లు రాద్ధాంతం చేస్తున్నారు. చిన్న సమస్యను భూతద్దంలో చూపుతూ మొత్తం ప్రాజెక్టే నిష్ఫలమైనట్లు ప్రచారం చేస్తున్నారు. రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయంటూ చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. మాపై పగ ఉంటే తీర్చుకోండి. కానీ, రైతులకు మాత్రం సాగు నీరు ఇవ్వండి" అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. "చలో మేడిగడ్డ"లో భాగంగా శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుంచి బస్సుల్లో బయలుదేరిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నేతలు... సాయంత్రం 4.40 గంటలకు బ్యారేజీ వద్దకు చేరుకున్నారు. బ్యారేజీలోని 7వ బ్లాక్‌లో పగుళ్లు ఏర్పడి.. కుంగిపోయిన 20వ పిల్లర్‌ను పరిశీలించిన తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 1.6 కిలోమీటర్ల పొడవున్న మేడిగడ్డ బ్యారేజీలో 50మీటర్ల పరిధిలో చిన్న సమస్య ఏర్పడితే దాన్ని పెద్దదిగా చూపిస్తున్నారని ఆరోపించారు. మరమ్మతు చేసుకుని బ్యారేజీని వాడుకోవచ్చని ఇంజనీర్లు చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకొనైనా సరే వానాకాలంలోపు దిద్దుబాటు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కరీంనగర్, ఇతర జిల్లాల్లో నీరు లేక పంటలు ఎండుతున్నాయని, ప్రభుత్వం నీటిని ఎత్తిపోస్తే రైతులకు లాభం జరుగుతుందని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ నిపుణులతో కమిటీ వేసి సత్వరమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, నిపుణుల సలహాలు తీసుకుని బ్యారేజీని పునరుద్ధరించాలని సూచించారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు ప్రాజెక్టులు రెండు సార్లు కొట్టుకుపోయాయని, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో లీకేజీలు వచ్చాయని గుర్తు చేశారు. కానీ, ఆయా అంశాలపై తామెప్పుడూ రాజకీయం చేయలేదని అన్నారు. ఇది ప్రారంభమేనని, కాళేశ్వరం పరిధిలోని మిగతా ప్రాంతాల్లో తమ పార్టీ పర్యటనలు ఉంటాయని వెల్లడించారు.

### అన్నారంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

మేడిగడ్డ నుంచి నుంచి అన్నారం బ్యారేజీకి బయలుదేరి వెళ్లిన బీఆర్ఎస్ బృందం.. అక్కడ లీకేజీలు జరుగుతున్న

మిగతా.. 2లో



## రైతులకో కమిషన్


- విద్యా కమిషన్‌నూ ఏర్పాటు చేస్తాం
- కౌలు రైతుల రక్షణకు చట్టం.. అఖిలపక్ష భేటీ పెట్టి నిర్ణయం
- నియోజకవర్గాల్లో 25 ఎకరాల్లో గురుకుల ప్రాంగణాలు
- పౌరసమాజం ప్రతినిధులతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి
- ఫసల్ బీమా యోజనలో మళ్లీ చేరాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 1 (వెలుతురు):** రాష్ట్రంలో వ్యవసాయ రంగం, విద్యా విధానంలో సంస్కరణలు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రైతు కమిషన్, విద్యా కమిషన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. శుక్రవారం సచివాలయంలో వివిధ సామాజిక సంస్థలు, పౌరసమాజ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. రైతులు, కౌలు రైతుల సాధక బాధకాలు, వారి సంక్షేమంతోపాటు వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టాల్సిన సంస్కరణలకు సంబంధించి రైతు కమిషన్ సలహాలు, సూచనలు ఇస్తుందన్నారు. విద్యా విధానం ఎలా ఉండాలనేది ఎడ్యుకేషన్ కమిషన్ నిర్ణయిస్తుందని తెలిపారు. కౌలు రైతుల రక్షణకుగాను చట్టాన్ని తీసుకురావాలనే యోచన ఉందని, ఇందుకోసం అఖిలపక్ష సమావేశం నిర్వహించి అందరి సలహాలు, సూచనలు తీసుకుంటామని అన్నారు.

మిగతా.. 2లో

## బెంగళూరులో భారీ పేలుడుతో ఉలిక్కిపాటు

- రామేశ్వరం కేఫ్‌లో పేలిన బాంబు
- ముగ్గురు కేఫ్ సిబ్బందికి గాయాలు
- బ్యాగులో ఉంచి పదార్థాలతో పేలుడు
- రంగంలోకి దిగిన ఎన్ఐఎ




**బెంగళూరు,మార్చి1(వెలుతురు):** బెంగళూరులో భారీ పేలుడు సంభవించింది. ఒక్కసారి జరిగిన ఘటనతో నగరం ఉలిక్కి పడింది. రాజాజీనగర్ ప్రాంతంలోని రామేశ్వరం కేఫ్‌లో మధ్యాహ్న భోజనం సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ పేలుడులో ముగ్గురు కేఫ్ సిబ్బందితో పాటు ఒక కస్టమర్ కు గాయాలయినట్లు సమచారం. వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియలేదు. సిలిండర్ పేలడం వల్లే మంటలు చెలరేగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. రెస్టారెంట్‌లోని ఓ బ్యాగ్‌లో ఉంచిన వస్తువుకు పేలుడు స్వభావం ఉందని, అది పేలిపోయి ఉంటుందని భావిస్తున్నారు. సమచారం అందుకున్న బాంబ్ స్క్వాడ్ సిబ్బంది స్పాట్ కు చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తు న్నారు. మరోవైపు..

మిగతా.. 2లో



## ఇంటర్ పరీక్షలకు 5 నిమిషాల గ్రేస్ టైమ్

- 9.05 వరకు కేంద్రంలోకి అనుమతి
- ప్రకటించిన బోర్డు అధికారులు
- 4 నుంచి స్పాట్ వాల్యుయేషన్

**హైదరాబాద్, మార్చి 1 (వెలుతురు):** నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్ష రాసేందుకు నిరాకరిస్తూ.. విమర్శలు ఎదుర్కొంటున్న ఇంటర్ బోర్డు దిద్దుబాటు చర్య చేపట్టింది. ఎగ్జామ్ సెంటర్‌లోకి వచ్చేందుకు ఐదు నిమిషాల అదనపు సమయం (గ్రేస్ టైమ్) ఇచ్చింది. ఇకమీదట ఉదయం 9.05

మిగతా.. 2లో

## ఈసారి భానుడి భగభగలు


- ఎండప్రచండం తప్పదంటున్న ఐఎండి

**న్యూఢిల్లీ,మార్చి1(వెలుతురు):** ఈ ఏడాది 2024లో సూర్యుడు తన విశ్వ రూపాన్ని చూపించనున్నాడు. చలికాలంలో వెచ్చదనాన్ని పంచాల్సిన భానుడు భగభగలాడిస్తు



న్నాడు. ఇందుకు సంకేతంగానే మార్చి చివర్లో రావాల్సిన ఎండలు ఫిబ్రవరి మొదట్లోనే వచ్చేశాయి. దీంతో రాబోయే

మిగతా.. 2లో



# బిఆర్ఎస్‌కు మరో ఎంపి షాక్

**మొదటిపేజీ తరువాయి..**

పంపించారు. ఆయన బీజేపీలో చేరడంతో సంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 2014, 2019 ఎన్నికల్లో రెండుసార్లు పాటిల్ ఎంపీగా గెలుపొందారు. గత కొంతకాలంగా బీఆర్ఎస్ హై కమాండ్‌పై బీబీపాటిల్ అసంతృప్తితో ఉన్నారు. కేసీఆర్ తీరుపై కూడా ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కాషాయ పార్టీలో చేరితేనే తనకు రాజకీయంగా భవిష్యత్తు ఉంటుందని భావించిన బీబీపాటిల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కాగా.. బీబీ పాటిల్ బీజేపీలో చేరడంపై ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్(ఓఖ ఒజీలీపజీని) స్పందించారు. బీబీ పాటిల్ బీజేపీలో చేరడాన్ని స్వాగతిస్తున్నానని లక్ష్మణ్ అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి మోడల్ నచ్చి నేతలు బీజేపీలో చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నుంచి రోజుకో వికెట్ కోల్పోతుందని చెప్పారు. ఆ పార్టీ రెక్కలు తెగిన పక్షిలా తయారైందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు బయటకు కత్తులు దుస్తున్నట్లు నటిస్తూ బీజేపీ బలోపేతన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. రెండు పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బీజేపీ బలోపేతన్ని అడ్డుకోలేవని చెప్పారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో 17 స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని లక్ష్మణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయ్

**మొదటిపేజీ తరువాయి..**

ప్రతిసవాల్ విసిరారు. వందలకోట్లు ఖర్చు పెట్టి అత్తెసరు మెజార్టీతో గెలిచిన కెటిఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కేటీఆర్ కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. తాను నల్లగొండ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, కేటీఆర్ఎస్ కూడా రిజైన్ చేయాలన్నారు. సిరిసిల్లలో తాను పోటీ చేసి గెలుస్తానని, అలా అయితే కారు షెడ్డు మూసుకుంటారా..? అని ప్రశ్నించారు. కేటీఆర్ ఓడితే పార్టీ క్లోజ్ చేస్తానని ప్రకటించేందుకు కేసీఆర్ సిద్ధమా? అని ప్రశ్నించారు. తాను సిరిసిల్లలో ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కేటీఆర్ కు టెక్నికల్ నాలెడ్జ్ లేదని చెప్పారు. కేటీఆర్ ఓ చిన్న పిలగాడని, తన స్థాయి కేటీఆర్ ది కాదని అన్నారు. కేటీఆర్ కు క్యారెక్టర్ లేదని, లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయని విమర్శించారు. కేటీఆర్ 200 కోట్లు ఖర్చు పెట్టి కేవలం 30 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారని, తానైతే రాజీనామా చేసేవాడినని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. బండి సంజయ్, అర్వింద్ పెద్ద లీడర్లు అనుకుంటున్నారని, ఎంపీ ఎన్నికల తర్వాత పిచ్చి లేసి పోతారని అన్నారు. వీళ్లిద్దరూ పొలిటికల్ లీడర్లు కాదని గాల్లో గెలిచారన్నారు. బ్రేకింగ్ కోసం మాత్రమే మాట్లాడుతారని విమర్శించారు. ఆ నలుగురు ఎంపీలు రాష్ట్రం కోసం ఎప్పుడూ పార్లమెంట్ లో మాట్లాడలేదని అన్నారు. దమ్ముంటే కరీంనగర్ లో కేటీఆర్ పోటీ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. ముందు కరీంనగర్ లో తమపై గెలిచి చూపించి మాట్లాడాలన్నారు. కేసీఆర్ మానసపుత్రిక బొందలగడ్డగా మారడానికి కారణం ఎవరు చెప్పాలన్నారు. మేడిగడ్డలో ఒకట్రెండు పిల్లర్లే కుంగాయంటూ అవహేళన చేస్తున్నారని విమర్శించారు. ఇంట్లో ఒక పిల్లర్ కూలినా ఇల్లు కూలిపోయినట్లేనన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామన్నారు పొన్నం ప్రభాకర్. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగు హామీలు అమలు చేశామన్నారు. ఇది చూసిన బీఆర్ఎస్ నేతలకు కళ్లు మండుతున్నాయని..అందుకే ఏదేదో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అధికారం కోల్పోయే సరికి కేటీఆర్ మతి భ్రమించినట్లు మాట్లాడుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ గెలుపును జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.

# ఇంటర్ పరీక్షలకు 5 నిమిషాల గ్రేస్ టైమ్

**మొదటిపేజీ తరువాయి..**

వరకు విద్యార్థులను అనుమతించనున్నారు. ఈ మేరకు శుక్రవారం బోర్డు అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. కాగా, 'నిమిషం ఆలస్యం' నిబంధన కారణంగా ఇంటర్ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందిపై శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించింది. కాంపిటీటివ్ పరీక్షలకు ఆలస్యంగా వస్తే అనుమతి నిరాకరించడం సబబేనని.. అయితే, అకడమిక్ పరీక్ష అయిన ఇంటర్‌కూ కఠినంగా అమలు చేయడం తగదన్న విద్యావేత్తల అభిప్రాయాన్ని కథనంలో ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం బోర్డు నిర్ణయం వెలువరించింది. ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుండగా 8 గంటలకే కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. 8.45 నుంచి 9 మధ్య విద్యార్థులకు ఓఎంఆర్ షీట్ అందిస్తున్నారు. సరిగ్గా 9 గంటలకు పరీక్ష మొదలవుతోంది. శుక్రవారం ఫస్ట్ ఇయర్ ఇంగ్లిష్ పేపర్-1 పరీక్షకు 5,00,936 మంది విద్యార్థులకు గాను 4,80,542 మంది హాజరయ్యారు. కాగా, ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియ ఈ నెల 4 నుంచి ప్రారంభించాలని బోర్డు నిర్ణయించింది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. 4న సంస్కృతం, 16న ఇంగ్లిష్, తెలుగు, మ్యాథ్స్, పొలిటికల్ సైన్స్ పేపర్ల స్పాట్ నిర్వహించనున్నారు. రెండో దశలో ఈ నెల 20న ఫిజిక్స్, ఎకనమిక్స్, మూడోదశలో 22న కెమెస్ట్రీ, బోటనీ, జంతుశాస్త్రం పేపర్ల స్పాట్ వాల్యుయేషన్ చేపడతారు.

# ఈసారి భానుడి భగభగలు

**మొదటిపేజీ తరువాయి..**

రోజులు ఎలా గడుస్తా యోనని ప్రజలు భయాందోళనకు గురవుతు న్నారు. ఈ క్రమంలో ఐఎండీ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఈ వేసవికాలంలో భానుడు తన ప్రతాపాన్నంతా చూపిస్తాడని పేర్కొంది. ఎల్‌నినో పరిస్థితులు బలహీనపడ్డ ప్పటికీ అవి ఇంకా చురుగ్గానే ఉన్నాయని, వాటి ప్రభావం మే వరకు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో మార్చి నుంచి మే వరకు పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. వాయువ్య ప్రాంతంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశం మొత్తం కఠినమైన వేసవిని ఎదుర్కొనే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. కోస్తా తీర భారతం, ఈశాన్య, పశ్చిమ, మధ్య, వాయువ్య ప్రాంతాలలో మార్చిలో నెలవారీ గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి. తూర్పు, తూర్పు-మధ్య భారతదేశంలోని చాలా ప్రాంతాలు, వాయువ్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణం నుంచి సాధారణం కంటే తక్కువ గరిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశం ఉంది. హిమాలయ ప్రాంతాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతల్లో మార్పులు ఉండకపోవచ్చని ఐఎండీ అంచనా వేసింది. దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ వేడిగాలులు వీచే అవకాశం ఉంది. బలహీనపడిని ఎల్‌నినో పరిస్థితులు మే వరకు కొనసాగుతాయని అధికారులు భావిస్తున్నారు. ఎల్‌నినో కారణంగా సాధారణం కంటే ఎక్కువ వేడి ఉంటుంది కాబట్టి ఈ ఏడాది సైతం ఎక్కువ ఎండలు ఉండవచ్చని తాము భావిస్తున్నట్లు ఐఎండీ డైరెక్టర్ జనరల్ మోహపాత్ర చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లనుంచి బయటకు రావద్దని, అత్యవసరమై బయటకు వస్తే కనీస జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# ప్రాజెక్టులపై కాంగ్రెస్ నేతలకు అవగాహన లేదు

### పిల్లర్లు కుంగితే రిపేర్లు చేయించుకోవాలి: పొన్నాల

**హైదరాబాద్,మార్చి1(వెలుతురు):** కాంగ్రెస్ నాయకులకు ప్రాజెక్టులపై కనీస అవగాహన లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పొన్నాల లక్ష్మయ్య అన్నారు. రాజకీయ లబ్ది కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై అర్ధసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఆ ప్రాజెక్టుతోనే నేడు అనేక జిల్లాలు సస్యశ్యామలమయ్యాయని చెప్పారు. పిల్లర్లు కుంగడం వంటి చిన్న ఘటన జరిగితే మరమత్తు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో అనే ప్రాజెక్టులు నిర్మించినప్పుడు కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయన్నారు. అప్పటికప్పుడు వాటిని మరమ్మతులు చేశారు కానీ రాజకీయాలు చేయలేదని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొడతారని తెలిపారు.



కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం బరాజ్‌లపై ప్రభుత్వం చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల బృందం మేడిగడ్డను సందర్శించనుంది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి పార్టీ ఎమ్మెల్యేలు, శాసనమండలి, పార్లమెంట్ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు ప్రత్యేక బస్సుల్లో మేడిగడ్డకు బయల్దేరారు. వారితోపాటు సాగునీటిరంగ నిపుణులు కూడా ఉన్నారు. మేడిగడ్డ పరిశీలన తర్వాత అన్నారం బరాజీని పరిశీలించనున్నారు. అన్నారం వద్ద పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బరాజ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టనున్నారు. ప్రజలకు వాస్తవాలను వివరించనున్నారు.

# రైతులకో కమిషన్



**మొదటిపేజీ తరువాయి..**

రైతు భరోసా అనేది రైతులకు పంటలకు పెట్టుబడి సాయంగా అందించేదని సీఎం తెలిపారు. దీనిని ఎవరికి ఇవ్వాలనేదానిపై విస్తృత చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు. నిస్సహాయులకు, నిజమైన లబ్ధిదారులకు.. అవసరమైతే చెప్పినదానికంటే ఎక్కువ సాయం చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా ఉందన్నారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో పంట మార్పిడి పథకాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని, అన్ని పంటలూ విస్తరించేలా రైతులు సరికొత్త విధానాలను అనుసరించాలని పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలోని పాఠశాలలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని సీఎం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలను వేర్వేరు చోట్ల కాకుండా అన్నీ ఒకేచోట ఉండేలా దాదాపు 25 ఎకరాల్లో ఒకే ఇంటిగ్రేటెడ్ క్యాంప్‌సలో ఏర్పాటు చేస్తామన్నారు. తొలుత దీనిని పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ నెలకొల్పుతామని, దశలవారీగా అన్ని నియోజకవర్గాలకు విస్తరిస్తామని అన్నారు. దీంతో కుల, మత వివక్ష తొలగిపోతుందని, విద్యార్థుల్లోనూ పోటీతత్వం పెరుగుతుందని చెప్పారు. అదే సమయంలో గురుకులాల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ మరింత సమర్థంగా జరుగుతాయని అభిప్రాయపడ్డారు.

### ఉద్యోగాల కల్పనలో నిబద్ధతతో ఉన్నాం..

నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న చిక్కుముడులను తొలగించి పలు ఉద్యోగాలను భర్తీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. గ్రూప్-1, మెగా డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదలయ్యాయని, యూపీఎస్సీ తరహాలో టీఎస‌పీఎస్సీ ద్వారా నియామకాలు చేపడతామని అన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుంచే తమ ప్రభుత్వం ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరాపార్కు వద్ద ధర్నాచౌక్‌ను తెరిచామని, ప్రజాభవన్‌ను ప్రజలు సమస్యలు చెప్పుకొనేందుకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే ప్రజాపాలన కార్యక్రమం ద్వారా పథకాలకు దరఖాస్తులను స్వీకరించామన్నారు. ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేశామని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, స్వరాజ్ అభియాన్ వ్యవస్థాపక సభ్యుడు యోగేంద్ర యాదవ్, టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, విశ్వేశ్వర్‌రావు, రమా మెల్కొటే, రియాజ్, పురుషోత్తం, గాదె ఇన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని మోదీ కార్యక్రమాలకు హాజరు కండి!

తెలంగాణలో పర్యటించనున్న ప్రధాని నరేంద్రమోదీ కార్యక్రమాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రధానమంత్రి కార్యాలయం కోరింది. ఈ మేరకు పీఎంవో నుంచి రేవంత్‌కు ఆహ్వానం అందింది. ప్రధాని మోదీ ఈ నెల 4, 5 తేదీల్లో ఆదిలాబాద్, సంగారెడ్డిలో పర్యటించనున్నారని, ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని పీఎంవో కోరింది. పీఎంవో ఆహ్వానం అందిన నేపథ్యంలో ప్రధాని మోదీకి సీఎం రేవంత్ స్వాగతం పలకనున్నారు.


### ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలోకి తెలంగాణ

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫబీవై)లో తెలంగాణ రాష్ట్రం తిరిగి చేరుతోంది. ఈ కేంద్ర ప్రభుత్వ పంటల బీమా పథకం నుంచి నాలుగేళ్ల క్రితం కేసీఆర్ ప్రభుత్వం బయటకు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో అప్పటి నుంచి రాష్ట్రంలో పంటల బీమా పథకమేదీ అమల్లో లేదు. ప్రకృతి విపత్తులు వచ్చినపుడు నాలుగేళ్లుగా రైతులు నష్టపోతూనే ఉన్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ?అధికారంలోకి వచ్చాక ఈ అంశంపై దృష్టి సారించింది. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సచివాలయంలో పీఎంఎఫబీవై సీఈవో, కేంద్ర సంయుక్త కార్యదర్శి రితేశ్ చౌహాన్‌తో జరిపిన భేటీలో కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకంలో చేరాలని నిర్ణయించారు. దీంతో వచ్చే పంటకాలం నుంచి రైతులకు ఈ పథకం అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో రైతు కేంద్రిత విధానాల అమలుకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. రైతులకు దన్నుగా నిలుస్తూ సాగు రంగాన్ని బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సాగు రంగంలోని ప్రతికూలతల్ని తట్టుకుంటూ రైతులకు రక్షణగా నిలిచేందుకు ఫసల్ బీమా యోజన దోహదపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి పాల్గొన్నారు.

# బెంగళూరులో భారీ పేలుడుతో ఉలిక్కిపాటు

**మొదటిపేజీ తరువాయి..**

నగరంలోని 44 ప్రైవేట్ పాఠశాలలకు శుక్రవారం ఉదయం ఇ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. పాఠశాల ఆవరణలో పేలుడు పదార్థాలు అమర్చినట్లు ఇ-మెయిల్ లో పేర్కొన్నారు. వైట్‌ఫీల్డ్, కోరమంగళ, బస్వేష్‌నగర్, యలహంక, సదాశివనగర్ సహా బాంబు బెదిరింపు వచ్చిన అన్ని పాఠశాలలకు బాంబు స్క్వాడ్‌లను పంపించారు. విద్యార్థులను, సిబ్బందిని వెంటనే పాఠశాల నుంచి ఖాళీ చేయించారు. మేము ఇ-మెయిల్ లో పేర్కొన్న విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. తనిఖీ చేసేందుకు అవసరం అయిన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అయితే ఇంకా అనుమానాస్పద వస్తువులను స్వాధీనం చేసుకోలేదని అని కర్ణాటక హోంమంత్రి జి పరమేశ్వర్ వెల్లడించారు. 24 గంటల్లో మెయిల్ పంపిన వారిని పట్టుకుంటామని, ఈ ఘటనను సైబర్ క్రైమ్ పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు ఉన్నతాధికారులు వివరించారు. టెక్నాలజీ హబ్ బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ లో జరిగిన ఘటనకు బాంబు పేలుడే కారణమని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య న్నారు. కేఫ్ ఆవరణలో ఒక కస్టమర్ వదిలివెళ్లిన బ్యాగ్‌లోని పేలుడు పదార్థమే ఇందుకు కారణమని, సిలెండర్ పేలుడు కాదని రామేశ్వరం కేఫ్ వ్యవస్థపాకుడు నాగరాజ్ తనకు తెలిపినట్టు చెప్పారు. ఈ ఘటనలో కేఫ్



సిబ్బంది ఒకరు గాయపడ్డారన్నారు. ఇది చాలా స్పష్టంగా బాంబు పేలుడు కేసుగా తెలుస్తోందని, దీనికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమాధానం చెప్పాలని తేజస్వి సూర్య డిమాండ్ చేశారు. బెంగళూరు సౌత్ నియోజకవర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లంచ్ సమయంలో జరిగిన పేలుడు ఘటనలో ముగ్గురు కేఫ్ సిబ్బంది సహా తొమ్మిది మంది గాయపడ్డారు. దీంతో ఘటనా స్థలికి పోలీసు టీమ్‌తో పాటు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) చేరుకుంది. ఫోరెన్సిక్ టీమ్ కూడా రంగంలోకి దిగింది. పేలుడు అనంతరం ఎలాంటి మంటలు చెలరేగకపోవడంతో గ్యాస్ సిలిండర్ పేలినట్టు కనబడటం లేదని చెబుతున్నారు. పేలుడుకు ఐఈడీనే కారణమా అనే విషయంపై శాంపిల్స్ సేకరిస్తున్నామని, కేఫ్‌లో ఉంచిన బ్యాంగులోనే ఐఈడీ ఉంచారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని కర్ణాటక పోలీస్ చీఫ్ అలోక్ మోహన్ తెలిపారు. దీనిపై హోం డిపార్ట్‌మెంట్ అధికారికంగా సమాచారం ఇస్తుందని చెప్పారు. కాగా, పది సెకెండ్ల వ్యవధిలో రెండు పేలుళ్లు జరిగిన తనకు సమాచారం వచ్చినట్టు కేఫ్ కో-వ్యవస్థాపకురాలు దివ్య రాఘవేంద్రరావు తెలిపారు. వంటగదిలో ఎలాంటి పేలుడు జరగలేదన్నారు. కస్టమర్స్ చేతులు వాష్ చేసుకునే ప్రాంతంలో పేలుడు జరిగిందని, బహుశా అక్కడ ఉంచిన బ్యాగ్‌లో పేలుడు పదార్థం ఉండొచ్చని చెప్పారు. గాయపడిన వ్యక్తులకు ఎలాంటి ప్రమాదం లేదని కూడా ఆమె తెలిపారు. కాగా, మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో పేలుడు జరగ్గానే అక్కడకు చేరుకున్నామని, నల్లటి పొగ కనిపించిందని, ఐదారుగురు గాయపడటంతో వారిని సమీప ఆసుపత్రికి తరలించారని సబరీష్ కుండలి అనే స్థానికుడు తెలిపారు.

# ఒక్క పిల్లర్ కుంగితే ఇంత రాద్ధాంతమా?

మొదటిపేజీ తరువాయి..

ప్రాంతాలను పరిశీలించింది. అనంతరం అక్కడే పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని స్పష్టం చేశారు. "తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసి బీఆర్ఎసను పడగొట్టేందుకు కుట్ర జరుగుతోంది. గతంలో ప్రగతిభవన్‌ను బాంబులతో పేలుస్తామన్న రేవంత్.. ఇప్పుడు కేసీఆర్‌నే లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నట్టు కనిపిస్తోంది. బీఆర్ఎసను పడగొట్టాలంటే కాళేశ్వరాన్ని పడగొట్టాలన్నట్టుగా సీఎం వ్యవహార శైలి ఉంది" అని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర లేని రేవంత్.. కనీసం పరిపాలనైనా సరిగ్గా చేయాలని సూచించారు. అవినీతి గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెసకు లేదన్నారు. కాంగ్రెస్ గొప్పగా చెప్పుకొనే ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టులో ఓ సర్వేతోపాటు మొబిలైజేషన్ పేరిట రూ.1460 కోట్ల బిల్లులు ఎత్తుకెళ్లారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక నాలుగున్నరేళ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి, 20లక్షల ఎకరాలకు నీరు అందించామని స్పష్టం చేశారు. చెరువులు, కాల్వలకు గోదావరి నీటిని అనుసంధానం చేశామని, ఎండకాలంలోనూ చెరువులు మత్తళ్లు పోశాయని గుర్తు చేశారు.


తమపై ఎన్ని కేసులు పెట్టినా పర్వాలేదని, రైతు ప్రయోజాలను దెబ్బతీస్తే ఊరుకోమని హెచ్చరించారు. మేడిగడ్డ బ్యారేజీని వర్షాకాలంలోపు మరమ్మత్తులు చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్ట్ పాలిటిక్స్ చేస్తోందని, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్.. ప్రాజెక్టులపై పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కానీ, తాము మేడిగడ్డకు రాగానే మీడియా సమావేశం పెట్టి మేడిగడ్డను రిపేరు చేపిస్తామని చెప్పారని, ఇది తమ పాక్షిక విజయమని పేర్కొన్నారు. దెబ్బతిన్న పిల్లర్లను మరమ్మత్తు చేయాల్సింది పోయి రాజకీయ దురుద్దేశాలతో దుష్ప్రచారం చేస్తున్నారని, వచ్చే వర్షాకాలంలో వరదలొచ్చి బ్యారేజీకి ఏమైనా అయితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి సాంకేతిక అడ్డంకులు ఏర్పడడం వల్లే మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణానికి కేసీఆర్ శ్రీకారం చుట్టారని చెప్పుకొచ్చారు. కాళేశ్వరానికి అనుమతులు లేవంటూ మంత్రి ఉత్తమ్ అబద్ధాలు చెబుతున్నారంటూ.. అనుమతులకు సంబంధించిన ఆధారాలను మీడియాకు చూపించారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు, నిరంజన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, మధుసూదనాచారి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

### మేడిగడ్డ వద్ద ఉద్రిక్తత..

బీఆర్ఎస్ నేతల మేడిగడ్డ బ్యారేజీ పర్యటన సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేటీఆర్, ఇతర ప్రజాప్రతినిధులతో పాటు తమనూ బ్యారేజీపైకి అనుమతించాలంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేశారు. సీఎం రేవంత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బ్యారేజీ వైపునకు దూసుకురాగా పోలీసులు ప్రధాన గేటును మూసివేశారు. కానీ పోలీసు బందోబస్తు తక్కువగా ఉండటంతో బీఆర్ఎస్ శ్రేణులు గేటును నెట్టివేసి, లోపలకు దూసుకొచ్చాయి. ఈ క్రమంలో తొక్కిసలాట జరగడంతో పలువురు మహిళ కార్యకర్తలు, పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి.

### పేలిన బస్సు టైర్..

మేడిగడ్డ పర్యటనకు బయలుదేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రయాణిస్తున్న బస్సు స్వల్ప ప్రమాదానికి గురైంది. ఏఆర్01 టీ0752 నంబరు గల బస్సు వెనుకవైపు టైరు పెద్ద శబ్దం పేలిపోవడంతో బస్సులో ఉన్నవారందరూ భయాందోళనకు గురయ్యారు. జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నెల్లుట్ల శివారులో ఈ ఘటన చోటుచేసుకోగా, ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.




### బీఆర్ఎస్ నేతలకు నిరసన సెగ

మేడిగడ్డ పర్యటనకు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులకు హసన్‌పర్తి మండలం దేవన్నపేట వద్ద కాంగ్రెస్ శ్రేణుల నుంచి నిరసన ఎదురైంది. 'గో బ్యాక్ బీఆర్ఎస్.. గో బ్యాగ్ కేటీఆర్' అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. బీఆర్ఎస్ నేతల కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. దీంతో కొద్ది సేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది.

ఆ తర్వాత పోలీసు బందోబస్తు మధ్య కాన్వాయ్ ముందుకు సాగింది. కాగా, దామెర క్రాస్ వద్ద పోలీసుల చేతిలో గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలను కేటీఆర్ పరామర్శిం చారు. అక్కడే పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్‌తో కేటీఆర్ ఫోన్‌లో మాట్లాడారు. తమ కార్యకర్తలపై దాడి చేసిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, బాధితులను గృహ నిర్బంధంలో ఎందుకు ఉంచారని ప్రశ్నించారు. ఎప్పటికీ ఇదే ప్రభుత్వం ఉండదని, ప్రజలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులదేనని అన్నారు.

### 'మేడిగడ్డ'...
### బాగా మేశినవ్ బిడ్డా..!!
### ట్విట్టర్‌లో కాంగ్రెస్ పోస్ట్

ప్రాజెక్టుల విషయంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ట్విట్టర్ వేదికగా కల్వకుంట్ల కన్స్ట్రక్షన్స్ సమర్పించు 'మేడిగడ్డ' అనే టైటిల్ పెట్టి కేటీఆర్, కేసీఆర్ ఉన్న ఓ పోస్టర్ ను రిలీజ్ చేసింది. దీనికి'బాగా మేశినవ్ బిడ్డా..!!' అనే ట్యాగ్‌లైన్ ఇచ్చింది. 'మేత మేసిన మేడిపండ్లన్నీ మేడిగడ్డకు బయల్దేరినయ్..!! కాగ్‌కు ఏం తెలుసు కాకరకాయ. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులకేం తెలుసు అరటికాయ.. అన్ని బీఆర్ఎస్ బిల్డప్ బాబాయ్ లకే తెలుసు. అసలే వాళ్ళ నేత 80,000 పైగా పుస్తకాలు చదివిండాయె. ఇప్పుడు ఆ బ్రహ్మ జ్ఞానంతో ఇక్కడ బ్రహ్మాండం చెయ్యబోతున్నారు. ఆ బ్రహ్మాండమెందయ్య అంటే.. ఎక్కడో ఒక చోట కూల్ గా సెల్ఫీ తీసుకొని కూలలేదు, కుంగలేదు అంటే అయిపాయె. సిగ్గుండాలే బీఆర్ఎస్.. అదే ఉంటే అందరితో వచ్చేది. అది లేకనే ఇలా దొంగల్లా వచ్చింది.' అంటూ ట్విట్టర్‌లో టీపీసీసీ పోస్ట్ చేసింది.




తుళ్ళ వసంత నర్సింహా గౌడ్ - తుర్కయంజాల్ మున్సిపాలిటి, బిజెపి అధ్యక్షులు
రంగారెడ్డి జిల్లా బిజెపి మహిళ మోర్చ ఉప అధ్యక్షురాలు

# సంపాదకీయం..

## తప్పుచేసిన వారే అరచి గీపెడతారు!

నోరున్నోడిదే ఊరు..బడితె ఉన్నోడిదే బర్రె..ఈ సామెత బిఆర్ఎస్‌కు బాగా సరిపోతుంది. నోరు పెద్దది చేయడం ద్వారా పదేళ్ల పాపాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోంది. తప్పుచేసిన వాళ్లే గాయ్ గాయ్ చేస్తారు. అరిచి గీపెడతారు. పెడబొబ్బలు పెడతారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు అదే చేస్తున్నారు. ఇంతకాలం తమదే అధికారం అనుకున్నారు. జీవితాంతం తామే అధికారంలో ఉంటామని అనుకున్నారు. తండ్రి తరవాత తనయుడే సిఎం అవుతాడని భావించారు. గడీల రాజ్యం నెలకొల్పి దానిని కొనసాగిద్దా మనుకున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల దెబ్బతో ..ఓటమిని తట్టుకోలేక పోతున్నారు. అందుకే ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. తెలంగాణను అప్పులకుప్ప చేసి, దోపిడీకి తెరలేపి, సర్వనాశనం చేసిన వారే ఇవాళ..నోరు పెద్దది చేస్తున్నారు. అప్పులపై ప్రశ్నలకు సమాధానం లేదు. కాళేశ్వరం అవినీతిపైనా సమాధానం లేదు. ధరణి అక్రమాలపై నోరు మెదపరు. ప్రభుత్వ భూముల మాయంపైనా జవాబు చెప్పారు. నాటి ఎమ్మెల్యేలు, మంత్రుల భూ దందాలపైనా నోరువిప్పరు.ఇదంతా ఎందుకంటే ఎక్కడ తమ పునాదులు కదులుతాయోనన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే ఎదురుదాడి దిగుతున్నారు. ఈ సమాధానాలు పక్కన పెట్టి జీతాలు ఇవ్వడం లేదంటారు. సకాలంలో నీళ్లు రావడం లేదంటారు. అప్పుడే కరెంట్ పోయిందని అంటారు. ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారని అంటారు. ఇవన్నీ అడిగితే..వీటిపై ఎదురు తదాడి చేస్తే..కాంగ్రెస్ సమాధానం చెప్పలేదని అనుకుంటున్నారు. అందుకే ఓ క్రమపద్ధతిలో గత మూడు నెలలుగా ఎదురుదాడితో బిఆర్ఎస్ ముఖ్యులు ముందుకు సాగుతున్నారు. లోక్‌సభ ఎన్నికలు ముంచు కొస్తున్న సమయంలో తెలంగాణలో బిఆర్ఎస్ ఉనికి కోల్పోవడం ఖాయమని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్, బిజెపిలకన్నా ఎక్కువగా ఒత్తిడికి గురవుతోంది. భారత రాష్ట్ర సమితి. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన మూడు నెలల్లో మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు ఎదుర్కోవాల్సి రావడం..అవినీతి, అక్రమల పాపాలు వెన్నాడడంతో పాటు, ప్రజల్లో ప్రాభవం కోల్పోవడంతో తట్టుకోలేక పోతున్నారు. అధికారంలో ఉండగా ప్రజలను ఎందుకు కలవాలన్న వారే ఇప్పుడు నా ప్రజలు అంటూ బయలుదేరారు. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. మరో వైపు పోటీకి సిద్ధంగా లేని పార్టీ నేతలు, బలమైన అభ్యర్థుల్ని ఎంపిక చేసుకోవ డానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోవడం ..మరితం టెన్షన్‌కు గురి చేస్తున్నాయి. ఈ సమయంలో బలంగా ప్రజల్లోకి వెళ్లడానికి ఓ అజెండా కూడా కరవైంది. దీనికితోడు కాళేశ్వరం పాపాలను నిత్యం ప్రశ్నిస్తున్నారు. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించకుంటే బాగుండదని అనుకున్నారో ఏమో...ఇప్పుడు మేడిగడ్డ అంటూ బయలుదేరారు. మొన్నటికి మొన్న మేడిగడ్డకు కాకపోతే బొందలగడ్డకు వెళ్లండని అక్కసు వెళ్లగక్కిన కెసిఆర్ ఇప్పుడు అదే మేడిగడ్డకు తన తనయుడి సారథ్యంలో పటాలాన్ని పంపుతున్నారు. ఇదంతా కూడా ఎదురుదాడి పథకంలో భాగం తప్ప మరోటి కాదు. ఇలాచేస్తే ప్రజల్లో ఇమేజ్ పెంచు కోవచ్చు... కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టవచ్చన్న భావన కావచ్చు. తెలంగాణ ఉద్యమంలో కీలకమైన నీళ్ల అజెండాతోనే మళ్లీ వెళ్లాలని.. కాళేశ్వరం విషయంలో తాము చేసిన కృషిని తక్కువ చేస్తున్న ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించడం కూడా కావచ్చు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణ ఉద్యమం నాటి నినాదం మరోమారు తెరపైకి వచ్చింది. ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు నినాదం ఇప్పుడు మార్మోగుతోం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్దం కావొస్తున్నా ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు సాకారం కాలేదన్నది జగమెరిగిన సత్యం. ఎందుకంటే కెసిఆర్ పాలనలో కాళేశ్వరం కట్టి నీటి సమస్య తీరిందన్నారు. లక్షా నలభైవేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు.

తెలంగాణ ప్రజలు అంతా ధనవంతులయ్యారని, ఎకరా భూమి ఎక్కడా 30 లక్షలకు తక్కువ లేదని నమ్మ బలికారు. ఇలా ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చామని పదేళ్లుగా ప్రచారంలో ప్రజలను ముంచారు.

కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై కాంగ్రెస్ బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడంతో పదేళ్ల అధికార మత్తులో ఉన్నవారి కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. దీనిని తప్పించుకునేందుకు నల్లగొండలో ఓ సభ పెట్టి కాంగ్రెస్‌ను విమర్శించే పనిచేపట్టింది. ఇప్పుడు చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నాలు ప్రారంభించింది.పార్లమెంటుకు ఎన్నికలు జరగబోతున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ కనీసం ఓ రెండు సీట్లయినా గెలవకుంటే ..ఇక ఆ పార్టీ లేచి నిలబడదు. అందుకే ప్రాజెక్టుల సందర్శన పేరిట ప్రజాక్షేత్రంలోకి దిగడంలో రాజకీయం చేస్తోంది. గతంలో అధికారంలో ఉండగా మేడిగడ్డకు ఒక్కరిని కూడా పోకుండా పోలీసులను కాపలా పెట్టింది. బహుశా ఎన్నికలయ్యేంత వరకు ఈ కార్యాచరణ కొనసాగుతుందని అంచనా. కాళేశ్వరంప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ ఎన్నికలకు ముందు కుంగిపోయిన విషయం వెలుగు చూసింది. అప్పటినుంచి రాష్ట్ర రాజకీయాల్లో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టేందుకు అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేసింది. 'కాళేశ్వరం ఓ విఫల ప్రాజెక్టుగా ఎత్తిచూపింది. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని తెలంగాణ ప్రజానీకానికి తెలియచేసింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి.. బ్యారేజీలోని లోపాలను ఎత్తిచూపారు. ఆనాడు రమ్మని బిఆర్ఎస్‌కు ఆహ్వానం పలికినా తిరస్కరించిన వారు ఇప్పుడు అదే మేడిగడ్డకు వెళ్లడం రాజకీయయాత్ర కాక మరోటి కాదు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తే ఉంటారు..లేకుంటా కాలగర్భంలో కలసిపోతారు. రాజకీయ అవినీతికి పాల్పడే పార్టీలను ప్రజలు ఎప్పటికప్పుడు గుర్తించి వాతు పెడితేనే మరోమారు ఇలాంటి అక్రమాలకు తావుండదని గుర్తించాలి.

## మీకు ఎవరైనా ఆగర్భ శత్రువు ఉన్నాడా?

**వాడు రోజు కృషించి కుక్క చావు చావాలి అనుకుంటున్నారా?**

**అయితే వాడికి రోజు కాగితం కప్పులో టి తాగించండి.**

**చట్టానికి దొరక్కుడా కోల్డ్ మర్డర్‌గా ఎవరినయినా చంపాలని అనుకుంటున్నారా?**

**అయితే వాడికి రోజు కాగితం కప్పులో టి తాగించండి. వాడు క్యాన్సర్‌తో కుక్క చావు చస్తాడు.**

మేము కూడా రోజు కాగితం కప్పులోనే టి తాగుతున్నాము కదా అంటారా? అయితే మిమ్మల్ని క్యాన్సర్ తో చంపాలని చాయి బండి వాడు కుట్రపన్నుతున్నాడు.

కాగితం కప్పులో టి తాగిగే డిగ్నిటీ అని అనుకుంటే మీరు 'కప్పులో కాలు వేసినట్లే.' గాజు గ్లాస్ లో టి తాగితే ఇతరులు ఎంగిలి అంటుకుంటుంది అనుకుంటే మీకు సైన్సు మీద సరైన అవగాహన లేనట్లేఇవి నేను చెప్తున్న మాటలు కాదు. మొన్న లండన్లో జరిగిన అంతర్జాతీయ క్యాన్సర్ సెమినార్లో నూటికి నూరు మంది సైంటిస్ట్ లు చెప్పిన నిజమిదిఇండియాలో చదువుకున్న వాళ్లు కూడా కాగితం కప్పులల్లో టీ లు, కూల్ డ్రింక్ లు తాగుతూ క్యాన్సర్ ని కొనుక్కుంటున్నారు, వాళ్ళను ఎడ్యుకేట్ చేసేందుకు గవర్నమెంట్ ఎలాంటి చర్యలు చేపట్టడం దంలేదు అని బాధపడ్డారు.

ఎయిడ్స్ నివారణ కోసం కండోమ్ లు పంచిన ప్రభుత్వం క్యాన్సర్ నివారణచేసేందుకు గవర్నమెంట్ ఎలాంటి చర్యలు చేపట్టడండం లేదు అని బాధపడ్డార పింగాణి కప్పులు, గాజు గ్లాస్ లో టి ఇస్తే వాటిని కడగాలి. దానికోసం నీళ్ళు కావాలి. పని వాళ్లు కావాలి. కాబట్టి బండివాడు కాగితం కప్పులో టి ఇచ్చి క్యాన్సర్ ని మీకు పది రూపాయలకు అమ్ముతున్నాడు.



మీరు ఎప్పుడైనా కాగితం తయారు చేసే ఫ్యాక్టరీ కి వెళ్ళరా? ఒకసారి వెళ్లి చూడండి. జీవితంలో మీరు కాగితం కప్పులో టి తాగరుకాగితం తయారు చేయడానికి మురికి కాలువలో ప్రవహించే నీళ్ళు వాడతారు. వాటర్ ట్యాంక్ నాచుతో కంపు వాసనతో ఉంటుంది. దాని నిండా పురుగులే. చనిపోయిన ఎలుకల ఎముకలు తేలుతాయి. రా మేటిరియల్ని కుల్లబెడతారు. కాళ్ళతో తొక్కి మెత్తగా చేస్తారు. దాదాపు 15 రకాల కెమికల్స్ వాడుతారు. అందులో ఆసిడ్ లాంటి విషపూరిత కేమికల్స్ ఎక్కువకాగితం కప్పు మెత్తబడుకుండ ప్లాస్టిక్ తో చేసిన ఫెవికాల్ లాంటి కెమికల్ గమ్ కూడా వాడతారుఆ కాగితంలో చేసిన కప్పులో వేడి వేడి టీ పోయగానే చాలా రకాల కేమికల్స్ బయటికి వచ్చి టీ లో కలుస్తాయి. మీరు గమనించండి. టి కప్పులో తాగే టి కంటే కాగితం కప్పులో తాగే టి కొంచం చేదుగా ఉంటుంది. అవే అడ్డమైన కెమికల్స్నుటి మనిషి ఎంగిలి కప్పులో మనం కూడా టి తాగితే చిన్నా చితక రోగాలు రావచ్చుగాకా. కానీ ప్రాణాంతక మైన క్యాన్సర్ రాదులివర్ చెడిపోయి మీరు డాక్టర్ దగ్గరికి వెళ్ళితే ముందుగా "మీరు సిగరెట్లు కాలుస్తారా? మందు తాగుతారా?" అని అడుగుతాడు అలాగే ఇప్పుడు క్యాన్సర్ పేషెంట్లు వెళ్ళగానే అడిగే మొదటి ప్రశ్న "మీరు కాగితం కప్పులో టి తాగే వారా?" అని.

కాగితం కప్పులకు గుడ్ బై చెప్పి క్యాన్సర్‌కి దూరంగా బ్రతుకుదాం..



**ఉమ్మడి పాలమూరు జిల్లా**
**జర్నలిస్ట్ రవికుమార్ బుద్ధారం**
**సెల్-9666480481**

# నీటి పేరిట ఆనాటి దోపిడీ
# ప్రజలకు అర్థమైంది!

యావత్ తెలంగాణ ప్రజల సాక్షిగా గత పదేళ్ళ కేసీఆర్ పాలనలో నీళ్లు, నిధుల దోపిడీ ఏందో కళ్ళకు కట్టినట్టు చూపించారు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ నేతలు ఎంత దబాయించినా ఎప్పటికైనా ప్రజా కోర్టులో దోషిగా నిలబడతారనేందుకు కాళేశ్వరం ఎత్తిపోతల ఇరిగేషన్ ప్రాజెక్టు నిదర్శనం.

మిగులు నిధులతో ఏర్పడిన తెలంగాణ సంపదను కాజేసి అప్పుల ఊబిలోకి నెట్టిన అపార అవినీతి భగీరథుడు కేసీఆర్. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు కట్టినాక అధిక వర్షాల ద్వారా గోదావరి వరద నీరే ఎక్కువగా సాగుకు అందింది కానీ ఈ



ఎత్తిపోతల ద్వారా సాగు నీరు పెద్దగా అందింది లేదు. పైగా గోదావరి వరద పెరిగినప్పుడు కాళేశ్వరం మొత్తం మునిగిన తీరు చూస్తే ఏదో ఒక రోజు ప్రకృతి విపత్తులకు కొట్టుకపోయే ప్రాజెక్టుగానే కనిపించింది. కొద్దిపాటి వరదలకు జరిగిన నష్టం భరించడానికే శ్రమించాల్సి వచ్చిందంటే ఆ ప్రాజెక్టు కట్టిన ప్రాంతం అనువైనది కాదనే అర్థం కదా. ఏదైనా ఒక ప్రాజెక్టు కట్టాలంటే దానికి పెట్టిన పెట్టుబడికి కనీసం ఒకటిన్నర రేట్లు రాబడి రావాలన్నది సూత్రం. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల రాబడి కంటే పెట్టుబడే పెనుభారమైంది. వ్యయం, లాభం నిష్పత్తి 1:1.5గా ఉండాలి. కానీ 2:1గా ఉంది. ఇలాంటి నాసిరకమైన ప్రాజెక్టులు కట్టి భారీ నష్టాన్ని తెచ్చిన సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకొని డబ్బును రికవరీ చేయాలి.

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో జరిగిన లోపాలను కాగ్ రిపోర్టు, దాని సందర్భించిన డ్యామ్ సేఫ్టీ బృందం నివేదిక సైతం గత పాలకులను దోషులుగానే చూపించాయి. జరిగిన లోపాలను సవరించుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిన బీఆర్ఎస్ పార్టీ, ఇరిగేషన్ శాఖను తన వద్ద ఉంచుకున్న కేసీఆర్, గతంలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీష్ రావులు ఇంకా బహిరంగ సభలు పెట్టి తెలంగాణ సమాజాన్ని మసిపూసి మారేడు కాయ చేయాలని ప్రయత్నించడం ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. ఎన్నికల కంటే ముందే కుంగిన మేడిగడ్డ బ్యారేజ్‌తో పాటు మిగతా అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కూడా నిర్మాణ లోపాలతో నాసిరకమైన పనులతో హడావిడిగా నిర్మించటం వలన పెచ్చులు ఊడిపోయే విధంగా ఉన్నాయి. ఈ పిల్లర్లను నిర్మించిన కాంట్రాక్టర్లకు, నిర్మాణ సంస్థకు లక్ష కోట్ల డబ్బులు ఇచ్చి తెలంగాణ సమాజం నీటి కష్టాలను కొనుక్కున్నట్లయింది. లక్ష 47 వేల కోట్లకు పైగా ఖర్చుపెట్టి దోచుకున్న బంగారు బాతు లాంటి ప్రాజెక్టు పేరే కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు.

కృష్ణ, గోదావరి నదుల నీటి పంపకాలలో ఉద్యమ సమయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని రైతులను, ప్రజలను పోగుచేసి గట్టిగా మాట్లాడిన ఈ ఉద్యమ నాయకుడు తెలంగాణ వచ్చిన తర్వాత ఆ నీటి పంపకాల విషయంలో తన వాగ్ధాటిని కొనసాగించలేకపోయాడు.?

నీటి వాటాలో, పోలవరం ప్రాజెక్టు వల్ల కోల్పోయిన భూముల విషయంలో, ఖమ్మంలో ఏడు ముప్పు మండలాల విషయంలో చేతకానివాడయ్యాడు. కృష్ణా గోదావరి నదులలో 50శాతం వాటా నీటిని పొందాల్సిన తెలంగాణ 30శాతం నీటిని కూడా సరిగ్గా వాడుకోలేపోయింది. దీన్ని బట్టి నీటి పంపకాలలో గత పదేళ్ళల్లో కేసీఆర్ చూపించిన చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుంది. కృష్ణ, గోదావరి నదీజలాలలో 50శాతం వాటా పాటించాలని కేసీఆర్ ఏ రోజూ బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీసి అడగలేదు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు నెలలకే నీటి పంపకాలలో బాధ్యత మొత్తం కేంద్రానికి అప్పగించిందని తప్పుడు ప్రచారం చేస్తూ తప్పించుకోవాలని చూస్తున్నారు. నీళ్లను, నిధులను దోపిడీ చేసింది ఎవరో తెలంగాణ సమాజానికి ఈపాటికి అర్థమైంది.

నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కుంగిన మేడిగడ్డ బ్యారేజీ పరిస్థితిని చూసేందుకు నిపుణులతో కలిసి వెళ్తే, పదేళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ మాట్లాడిన భాష పట్ల సభ్యసమాజం అసహ్యించుకునే విధంగా ఉంది. ఒక ముఖ్యమంత్రిని పట్టుకొని "ఏం పీకడానికి వెళ్తావు" అనడం ఇంకో మాజీ ముఖ్యమంత్రి అనాల్సిన మాటేనా? చరిత్రను కొత్తగా నిర్మించే నాయకునిగా ఎదగాలి కానీ, భాషను మలినం చేసి, తోటి నాయకులను, పార్టీలను హేళన చేసిన నాయకునిగా మిగలరాదు.

## పేదోడికి అందని వైద్యం.. ఖరీదైన గోళీలు..
# మాఫియాగా మారిన మెడికల్ ఇ.. షాప్

వనపర్తి జిల్లాలో మందుల మాఫియా.!

ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్ల నిర్వాహకుల ఇష్టారాజ్యం పలు రకాల పరీక్షల పేరుతో భారీగా రోగుల నుండి డబ్బు వసూల్..

వైరల్ జ్వరానికి మలేరియా డెంగ్యూ పరీక్షలు సాధారణ జ్వరం వచ్చినా పరీక్షలు ...!

అనుమతులు లేకున్నా డబ్బు అర్హత ఉంటే చాలు.

శాంపిల్ కలెక్షన్ సెంటర్ల నిర్వహణ తప్పుడు రిపోర్టులతో రోగుల డబ్బుకు గాలం..



వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో డాక్టర్ చూడాలి అంటే ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే టోకెన్లు..

ల్యాబ్లో టైఫాయిడ్ మలేరియా నిర్ధారణ పరీక్షలకు గవర్నమెంట్ ఆసుపత్రిలో ఫ్రీగా చూస్తారు.

ప్రైవేటు ఆసుపత్రికి గాని, ప్రైవేటు ల్యాబ్ కి గాని వెళ్ళామా ? 1000 నుండి 10000 వరకు ముడుపు చెల్లించాల్సిందే.

మరి అధికారులు మాత్రం ఈ వేడుక చూస్తూ టీవీ సీరియల్ ఎపిసోడ్ లా పొడిగిస్తూనే ఉంటారు వారిపై చర్యలు ఉండవు.

గ్రామ గ్రామానికి ఒక ఆర్ఎంపి, ఆర్ఎంపీ రిఫర్ చేస్తే పర్సెంటేజీ..

అధికారుల చర్యలు నిల్లు.

తీసుకుంటున్నది ప్రజల ధనం నెల జీతం గా వస్తుంది.

మరి అధికారులు ప్రజలకు రక్షకుల..? భక్షకులా..?

మెడికల్ షాపులకి వెళితే బుక్క చిట్టి ఇచ్చినా కూడా అక్కడ మందులు ఇస్తారు.

లక్షల్లో వేళల్లో ప్రజల నుండి ప్రైవేటు ఆసుపత్రులు దోచేస్తున్న అధికారులు మాత్రం వీరికి వారికి మధ్యన సన్నిహిత్యం ఉన్నందువల్ల చర్యలు నిల్లు.

వనపర్తి జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మెడికల్ షాపులు.

మెడికల్ షాప్ నిర్వహించాలంటే ఏమి అర్హతలు ఉండాలి?

నిద్రవస్థలో ఉన్న అధికారులు మెడికల్ షాపులను తనిఖీ చేస్తున్నారా.

మెడికల్ షాపులకు సంబంధించిన అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా.?

జనరిక్ మందుల పై 150 రూపాయలు ఉంటే 20 రూపాయలు మాత్రమే తీసుకుంటున్నారు.

కానీ వాటిపై ఎమ్మార్పీ రేట్లు మాత్రం ఎందుకు ఫిక్స్ చేయట్లేదు?

వాటిపై ఉండే రేటు ఒకటి ఇచ్చే రేటు ఒకటి.

మరి ప్రజలను మోసం చేసే విధంగా ఇంగ్లీష్ మందులకు జనరిక్ మందులకు తేడా ఏంటి ?

వీటి యొక్క తేడాలను ప్రజలకు అవగాహన కల్పించేది ఎవరు ?

ప్రజల్లో నూటికి 90 శాతం ఇంగ్లీష్ మందులకే అలవాటు పడుతున్నారు. వాటిపై ఉన్న ఎమ్మార్పీ ధరలకు ప్రజలు కొనుగోలు చేస్తున్నారు.

బాగుపడేవారు ఎవరు మందులు తయారు చేసే కంపెనీల..? మందుల పంపిణీ చేసే డిస్ట్రిబ్యూటర్లా..?

డిస్ట్రిబ్యూటర్ల నుండి మెడికల్ షాపు నిర్వహిస్తున్న యజమానులు లాభాలు పొందుతున్నారు.

మందులు తయారు చేసే కంపెనీ నుండి ఒక సేల్స్ ఎగ్జిక్యూటివ్ ప్రైవేటు ఆసుపత్రిలో ఉన్న డాక్టర్లను కలిసి వారికి మెడిసిన్ లను మా కంపెనీ వీ కొనండి మా కంపెనీవి కొనండి అంటూ వల వేస్తూ పర్సంటేజ్ లను పెంచుతూ పేదోడి నడ్డి విరుస్తున్నారు.

ఏమైనా కార్యక్రమాలు జరిగినప్పుడు మాత్రం మనమందరం పురాతనమైన కాలం నుండి పుట్టుకొచ్చాం పురాతనమైన మనుషులం మనం వాడాల్సింది జనరిక్ మందులు అంటూ ప్రగల్భాలు పలుకుతున్న అధికారులు, ప్రభుత్వాలు.

జనరిక్ మందులను కొన్నప్పుడు వాటిపై ఉన్న %వీ౯ా% ని బట్టి తెలిసినోడికి 20 రూపాయలకు తెలియనోడికి MRP రేట్లకు.

మరి ఈ రకంగా చూస్తే జనరిక్ మందులపై MRP20 ఉండాలి. కానీ MRP రేట్లు ఎందుకు ఎక్కువగా ఉన్నాయి? మరి తయారు చేసే వాడికి తెలియదా.?

మందుల మాఫియాను ప్రోత్సహించడం కోసమా.?

పేదోడి కోసమా ప్రభుత్వాలు ఉన్నది లేక ధనవంతుడి కోసమా?

కిలో బియ్యం రెండు రూపాయలకు ఇస్తుంటే మందులు మాత్రం వేల రూపాయలు పెట్టి బ్రతకడానికి వేసుకుంటున్నామా లేక...

ఆసుపత్రులు ఉన్నది పేదల కోసమా లేక డబ్బున్నోడి కోసమా?

ప్రాణంలో కూడా ధనవంతుడు వేసుకునేది గోలే, పేదోడు వేసుకునేది గో లే, కానీ ఈ రెండిటిలో ప్రాణం గొప్పదా? గోలి గొప్పదా.?

వనపర్తి జిల్లాలో ఎన్ని ఆర్ఎంపి ఆసుపత్రులు ఉన్నాయి వారికి ఉండే అర్హతలు ఏంటి?

ప్రైవేట్ ఆసుపత్రి నిర్మించాలంటే ఏమేమి వసతులు ఉండాలి ఎంత మంది డాక్టర్లు ఉండాలి ఎంత సిబ్బంది ఉండాలి?

వీరికి చదువుతో పని ఉందా లేదా..?

లక్షలు పెట్టి మేము చదువులు చదువుతున్నాం ,లక్షలు పెట్టి ఆసుపత్రులు కడుతున్నాం, మా జీవనోపాధి ఆసుపత్రే అన్నట్టుగా ఉంది.

ఐదు రూపాయల డాక్టర్ పోయి ఐదు లక్షల రూపాయల డాక్టర్ వచ్చారు.

సేవ దేవుడికెరుక కానీ ఆసుపత్రికి వెళ్ళామా ట్విస్టులతో ట్విస్టులు ఇస్తూ టెస్టులు చేసుకుని రమ్మంటారు.

టెస్టులు చేయించుకో వచ్చాక మందులు రాస్తారు. బయట దొరకని మందులు.ఈ మందులు బయట దొరకవు మా దగ్గరే దొరుకుతాయి అంటూ ఒక బ్రాండ్ క్రియేట్ చేస్తారు.

వనపర్తి జిల్లా లో 15 మండలాలు మెడికల్ షాపులు ఎన్నో.. ఆర్ఎంపీ డాక్టర్లు ఎందరో ..ప్రైవేటు %ఞు౯% బులు.. ప్రైవేటు ఆసుపత్రులు ఎన్నో మన జిల్లా అధికారులకే తెలియాలి.

అపోలో అంటూ వి పోల్లో అంటూ జనరిక్ అంటూ ఉన్నాయి కానీ పేదోడికి ఉపయోగపడే మందు గోలి ఏది అంటూ అయోమయంలో ఉంటున్నారు పేదలు.

పేరుకు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ గోళీలు. ప్రభుత్వ ఆసుపత్రిలో చాలీచాలని మందులతో డాక్టర్లు నాలుగైదు రకాల గోళీలు రాశారంటే రెండు రకాల గోలీలు ఇస్తారు మిగతా మూడు బయట కొనాల్సిందే.

పేదోడి బతుకు మారేది ఎప్పుడు? ఇంగ్లీష్ మందులపై %వీ౯ా% తగ్గేదెప్పుడు? అధికారులు అవగాహన కల్పించేది ఎప్పుడు?

డాక్టర్లు ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేటు ఆసుపత్రులుగా చిత్రీకరించుకుంటూ పేదోడిని పేదోడిగా ఉన్నోడిని ఉన్నోడిగా ట్రీట్మెంట్ జరుగుతుంది.

కాసులు ఉన్నోడికి బెడ్డు, కాసుల్లేనోడికి గోలీ.

పర్మిషన్లు లేని ఆసుపత్రులు, సర్టిఫికెట్ లేని ల్యాబ్లు పేదోడి ప్రాణాలపై ఉక్కుపాదం మోపుతున్నారు.



**ఉమ్మడి పాలమూరు జిల్లా**
**జర్నలిస్ట్ రవికుమార్ బుద్ధారం**
**సెల్-9666480481**

## రాష్ట్ర ఐటి సెల్ జాయింట్ కన్వీనర్‌గా
# పర్మాటి శ్రీకాంత్ రెడ్డి నియామకం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురున్యూస్):** నవాబుపేట్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి పర్మాటి శ్రీకాంత్ రెడ్డి ని బీజేపీ తెలంగాణా రాష్ట్ర ఐటీ సెల్ జాయింట్ కన్వీనర్ గా బుధవారం నియమించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... నాపై నమ్మకముంచి నాకు ఇంతటి బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గారికి రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ ప్రకాష్ బాబుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఇందుకు సహకరించిన మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి,మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి, తోడిగాలా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవ్ రెడ్డి, రాష్ట్ర డేటా సెల్ కన్వీనర్ భరత్ కుమార్ రావుల గారికి అలాగే రాష్ట్ర సోషల్ మీడియా సెల్ కన్వీనర్ సుమీరాన్ కొమ్రరాజు గారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# అత్తాపూర్ ఎస్‌విఎం వెంగమాంబ హెూటల్‌లో ఫ్రిడ్జ్‌లో నిలువ చేసిన చికెన్ ను గుర్తించిన అధికారులు


**రాజేంద్రనగర్ (వెలుతురు):** రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ ఎస్ వి ఎం వెంగమాంబ



హెూటల్ లో రాజేంద్రనగర్ జి ఎచ్ ఎం సి కమీషనర్ రవి కుమార్ ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేశారు ఫ్రిడ్జ్‌లో నిలువ చేసిన తాందురి చికెన్ పిసులను గుర్తించారు కుళ్ళిన మాంసంను కస్టమర్లకు సప్లై చేస్తున్నట్లు గుర్తుంచి హెూటల్ యజమానికి ఫైన్ విధించారు.

## వివాహ విందుకు హాజరైన
## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

**మొయినాబాద్, (వెలుతురు న్యూస్):** శంకర్‌పల్లి మండల పరిధిలోని మహాలింగాపురం, బాల్ రెడ్డి గూడెం గ్రామాలకు చెందిన నూతన వధూవరులు నికిత, వెంకట్రాం రెడ్డి ల వివాహ విందుకు శుక్రవారం రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు.

ఈ వివాహ విందు మొయినాబాద్ మండల పరిధిలోని హిమాయత్ నగర్ జెపిఎల్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. నూతన వధూవరులకు మధుసూదన్ రెడ్డి శుభా కాంక్షలు తెలియజేశారు. మధుసూదన్ రెడ్డి వెంట శంకర్‌పల్లి మండల సొసైటీ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

# ఉపాధిహామీ సిబ్బంది వేతనాలు వెంటనే చెల్లించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**కరీంనగర్, వెలుతురు:** నాలుగు నెలలుగా ఉపాధి హామీ సిబ్బంది వేతనాలు చెల్లించక పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ సిబ్బందికి నాలుగు నెలలుగా జీతాలు చెల్లించక పోవడం వల్ల వారి కుటుంబ పోషణ భారం అయ్యిందని,క్షేత్రస్థాయిలో పని చేస్తున్న సిబ్బంది పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పని కల్పించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాన్ని సజావుగా నడిపించడంలో,ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానకర్తలుగా ఉపాధిహామీ సిబ్బంది పని చేస్తూ పథకాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు.
కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో వారి నిధులను కేటాయించిన వాటిని సక్రమంగా విడుదల చేయక ఇతర అవసరాలకు మళ్లింపు చేయడం వల్ల క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్,ఎపివో,టెక్నీకల్ అసిస్టెంట్,కంప్యూటర్ అపెరటర్,అటెండర్ ల వేతనాలు సకాలంలో అందకపోవడం వల్ల ఆయా కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

మా ఇంట్లో పని చేసి మీ ఇంట్లో భోజనం చేయమంటే కుదరదని క్షేత్రస్థాయిలో కుటుంబాల పోషణను ఉపాధిహామీ సిబ్బంది ఆర్థిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే వేతనాలు చెల్లించాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.







## సిసి రోడ్డు, డ్రైనేజీ
# సమస్యను పరిష్కరించండి..

**జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన 58వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి విజయ**

**కరీంనగర్, వెలుతురు:** పట్టణంలోని 58వ డివిజన్ జ్యోతి నగర్ మోర్ సూపర్ మార్కెట్ వద్ద చేపట్టిన సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను సత్వరం పూర్తి చేయాలని ఆ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి విజయ శుక్రవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత నాలుగు నెలల క్రితం సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణం కోసం సీఎం అస్సూరెన్స్ ఫండ్ కింద పనులు ప్రారంభించిన నేటికీ ఆ పనులు కావడం లేదని తెలిపారు.



ముఖ్యంగా డ్రైనేజీ కోసం నివాస గృహాల ముందున్న రాంపులను తొలగించడంతో గృహ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. లోగడ మున్సిపల్ మీటింగ్లలో కూడా సమస్యను వివరించిన నేటికీ సమస్యను పరిష్కరించలేదన్నారు. తక్షణం సిసి రోడ్డు డ్రైనేజీ పనులను చేపట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కార్పొరేటర్ రాపర్తి విజయ కోరారు.

## మల్చల్మా ఉన్నత పాఠశాలలో
# మాక్ పోల్ నిర్వహణ

**పోలింగ్ అధికారులుగా మారి ఉత్సాహంగా విధులు నిర్వర్తించిన 9వ తరగతి విద్యార్థులు**

**కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు కె. అనిత**

**జహీరాబాద్, 01 మార్చి, వెలుతురు :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని మల్చల్మా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నత అధికారుల ఆదేశానుసారము 9వ తరగతి విద్యార్థులచే మాక్ పోల్ నిర్వహించారు. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు తులసీ రామ్ రాథోడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇంచార్జీ



ప్రధానోపాధ్యాయురాలు కె. అనిత మాక్ పోల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓటరుగా 6,7,8 వ తరగతి విద్యార్థినులు, విద్యార్థులు ఓటు వేశారు. ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుష్పలత, శ్రీనివాస్, సుజాత్ అలీ, అబ్దుల్ జలీల్, అబ్దుల్ సమీ, హీరా లాల్ చవ్వాన్, సమీనా జబిన్, నర్సింహా రెడ్డి, లలితలు పాల్గొన్నారు.

## సాయం

అనగనగా ఒక ఊరు. ఆ ఊరి పేరు సీతారాంపూర్. ఆ ఊరిలో నారాయణ, అనురాధ అనే దంపతులు ఉండేవాడు.నారాయణది చిన్న కిరాణం.అనురాధ బట్టలు కుట్టేది. వారికి ముగ్గురు కూతుర్లు. మొదటి అమ్మాయి పేరు రాణి. రెండవ అమ్మాయి పేరు లత. మూడో అమ్మాయి పేరు సుధ. వాళ్ళు చదువులో ముందుండేవారు.

ఒకరోజు అందరూ కలిసి వనభోజనానికి వెళ్లారు .అక్కడ వంటలు చేస్తున్నారు. చిన్న అమ్మాయి ఆడుకుంటూ ఎక్కడికో వెళ్లిపోయింది. కొంత సమయం తర్వాత సుధ కోసం అందరూ వెతుకుతున్నారు. కానీ కనిపించలేదు. సుధ అడవిలో పాపం ఒంటరిగా అటూ ఇటూ తిరిగింది. కానీ ఎవరు కనిపించలేదు. .సుధకు భయం వేస్తోంది. అక్కడ ఒక పెద్ద మర్రి చెట్టు ఉంది. ఆ మర్రిచెట్టు కింద కూర్చొని ఏడుస్తూ నిద్రలోకి జారుకుంది .

సుధ కొంచెం సేపటి తర్వాత లేచింది. తను వచ్చిన దారి కోసం చూస్తుంది ..కానీ దారి దొరకడం లేదు. పాపం ఆమెకు అప్పుడే ఒక పిచ్చుక ముళ్ళ మధ్య చిక్కుకొని కనిపించింది. అది చూసిన సుధ పిచ్చుకను కాపాడింది. ఆ పిచ్చుక చాలా సంతోషించి, నువ్వు చాలా మంచి దానివి. నీకు ఏం సహాయం కావాలో అడుగు అన్నది.అప్పుడు సుధ నేను దారి తప్పి ఇక్కడికి వచ్చాను నాకు దారి తెలియడం లేదు అని చెప్పింది. అప్పుడు ఆ పిచ్చుక నావెంట నడువు అని చెప్పింది. అప్పుడు సుధ అలా వారు వన భోజనానికి వచ్చిన స్థలం దగ్గరకు చేరుకుంది. అపుడు వాళ్ల అమ్మ,నాన్న, అక్కలకు పోయిన ప్రాణం వచ్చినంత పనైంది. సుధ వాళ్ళకు జరిగిన విషయమంతా చెప్పింది.అందరూ కలిసి ఇంటికి చేరుకున్నారు.

**నీతి: మనం ఇతరులకు సహాయం చేస్తే మనకు మంచి జరుగుతుంది.**

ఎ.వర్షిణి
10 వ తరగతి
జి.ప.ఉ.పా.జిల్లెల్ల,
మండలం : తంగళ్ళపల్లి,
జిల్లా: రాజన్న సిరిసిల్ల.



## ఆశయం

అనగనగా నర్సింహులపల్లి అనే ఊరిలో స్వాతి అనే అమ్మాయి ఉండేది. స్వాతికి చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోయారు. స్వాతి అనాధాశ్రమంలోనే పెరుగుతుంది. బడికి వెళుతూ చదువుతూ మంచి పేరు బడిలో తెచ్చుకుంది. పాఠశాలలో ఒక రోజు సైన్స్ ఫెయిర్ జరుగుతుంది. స్వాతి కష్టపడి మంచి ప్రాజెక్టు తయారు చేసి తీసుకువెళ్లింది. స్వాతి తీసుకు వెళ్లినటువంటి ప్రాజెక్టుకు మొదటి బహుమతి లభించింది.

తనకు మొదటి బహుమతి వచ్చినందుకు సంతోషపడిన స్వాతి తాను కళ్ళు తెరవక ముందే తల్లిదండ్రులను కోల్పోయానని బాధపడింది. తాను పెద్దగా అయ్యాక డాక్టర్ అయ్యి సేవ చేయాలని ఆశయం పెట్టుకుంది. స్వాతి అనాధాశ్రమంలో ఉన్న బాగా చదువుకొని పెద్ద డాక్టర్ అయింది. తాను అనాధాశ్రమంలో వృద్ధులకు, అనాధలతో పాటుగా చాలామందికి ఉచితంగా వైద్య సేవ చేసి స్వాతి మంచి పేరు తెచ్చుకుంది. తల్లిదండ్రులు లేకుండా అనాధ అయిన స్వాతి ఆశయం నెరవేర్చుకున్న తీరు ఎందరికో ప్రోత్సాహాన్ని అందించింది.

గుగ్లోత్ పూజ
ఎనిమిదవ తరగతి
ZPHS హవేలీ ఘనపూర్
మెదక్ జిల్లా
9311244843



## ఖచ్చిత సమయ నిబంధన వల్ల
# విద్యార్థుల ప్రాణాలకు ముప్పు?

**కోరి తెచ్చుకున్న తెలంగాణలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు బలి అవుతున్నారు.**


**ఇవే నిబంధనలు ప్రభుత్వ అధికారులకు వర్తించవా?**

**ముఖ్యమంత్రి దీనిపై స్పందించాలి,**

**బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సుజాత రెడ్డి.**

**కరీంనగర్, వెలుతురు, మార్చి 01:** తెలంగాణ రాష్ట్రంలో 3 రోజుల క్రితం ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు 24 మంది తెలంగాణ బిడ్డల ప్రాణాలను బలిగోన్నాయి అన్న విషయం చాలా బాధాకరం అని బీజేపీ మహిళ మోర్చా రాష్ట్ర నాయకురాలు అన్నారు

కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యంగా వస్తే అనుమతిచబోమన్న ఆలోచనా పద్ధతి బాగాలేదు. .పరీక్ష సమయం



ఉదయం 9 గంటలనుండి 12 గంటల వరకు అని ప్రభుత్వం నిర్ణయించింది. మరి ఉదయం 8.30.ని.లనుండి 9 గంటల వరకు పిల్లలను పరీక్ష హాల్ లో కూర్చోబెట్టి ఓ ఎం ఆర్ ను నింపిస్తున్నారె తప్ప ప్రశ్నాపత్రం ఇవ్వడం లేదు మరి ఒక్క నిమిషం లేటుగా రావడం వల్ల వచ్చే నష్టం ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు అందరూ నిజంగా సమయానికి కార్యాలయంలో ఉంటున్నారా. వీరికి లేని నిబంధన పిల్లలకు పెట్టి ఒక్క నిమిషం లేటయ్యింది అన్న సాకుతో వారి రెండు సంవత్సరాల చదువును మరియు వారి ప్రాణాలను హరిస్తున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఇంటర్ బోర్డ్ అధికారులతో మాట్లాడి ఒక్క నిమిషం అన్న నిబంధనను ఎత్తి వేసే విధంగా చూడాలని సుజాత రెడ్డి కోరారు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి బస్సులు ఆటోలు లలో రావడం వల్ల కొంత ఆలస్యం జరుగుతున్నందువల్ల ఐదు నుంచి పది నిమిషాలు సమయాన్ని ఇవ్వాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని ఆమె తెలిపారు.

# 5న ప్రధాని మోడీ సభను విజయవంతం చేద్దాం..

**మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగనాథ్**

**జహీరాబాద్, 01 మార్చి, వెలుతురు:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్ కల్ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముంగి ఆశ్రమంలో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి నౌబాద్ జగనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నౌబాద్ జగన్నాథ్. మాట్లాడుతూ ఈ నెల 5వ తేదిన మన భారత ప్రధాని నరేంద్రమోడీ అనేక అభివృద్ధి పథకాలను జాతికి అంకితం చేస్తున్నారని, అందులో భాగంగా హైదరాబాద్ ఐ ఐ టి, సంగారెడ్డి నుండి నాందేడ్ హైవే కావచ్చు అనేక పథకాలు మన సంగారెడ్డి తో పాటు యావత్ తెలంగాణకు అంకితం చేస్తున్నారని అన్నారు.

ఈ సందర్భంలోనే భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సభకు న్యాల్ కల్ మండలంలోని అన్ని గ్రామాలు మరియు తండాల నుండి ప్రజలు, బీజేపీ



కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శివాజి రావు పాటిల్, ఏకనాథ్ రావు, ఈరన్న, శ్రీనివాస్ రెడ్డి, పవన్, మహారాజ్, కాశినాథ్ పాటిల్, రాహుల్, పాలింకార్ మల్లేష్, బీమన్న, రాము, మల్లేష్ ఖలీల్పూర్ శ్రీకాంత్, ముదిరాజ్, నర్సింహా, సచిన్, సతీష్ గుప్తా, వాసు, చందు, దౌలప్ప, నగేష్ తదితరులు ఉన్నారు.

# రంజోల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే మాక్ పోల్

**ఎన్నికలలో 11 ఓట్ల తేడాతో విజయం సాధించిన ఏండి అమీర్ అలీ 9వ తరగతి విద్యార్థి**

**జహీరాబాద్, 01 మార్చి, వెలుతురు :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని రంజోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉర్దూ మీడియం విద్యార్థులచే ఉన్నత అధికారుల ఆదేశానుసారము

మాక్ పోల్ నిర్వహించారు. ఈ రోజు నిర్వహించిన మాక్ పోల్ 5 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. మాక్ పోల్ ముగిసిన అనంతరం ఓట్ల లెక్కింపు నిర్వహించగా, ఏండి అమీర్ అలీ 9వ తరగతి ఉర్దూ మీడియం విద్యార్థి ఎన్నికలలో 11 ఓట్ల తేడాతో గెలుపొందారు. రెండవ స్థానంలో రంజోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి. భవాని నిలిచింది.

అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన తర్వాత ఎన్నికల్లో ఓట్లు ఎలా వినియోగించుకోవాలో విద్యార్థులకు అవగాహనా కల్పించడం కోసం జిల్లా విద్యాశాఖాధికారి ఏం.వెంకటేశ్వరులు ఆదేశానుసారంగా మాక్ పోల్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నానుసింగ్ రాథోడ్,



ఉపాధ్యాయులు రవి ప్రకాష్, ఏం డి. సల్లా ఉద్దీన్ ఎస్. నర్సింహా రెడ్డి, అబ్దుల్ రహమాన్, ఖాజా నిజమోద్దీన్, కె. వీరేశం, శ్రీనివాస్, పాఠశాల మహిళా సిబ్బందులు హాజరున్నారు.

# ప్రాథమిక పాఠశాల నర్మెట్టలో స్వపరిపాలన దినోత్సవం

**నంగునూరు మండలం, వెలుతురు మార్చ్01:** నంగునూరు మండలం నర్మెట్ట ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మనీష్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులు అందరూ తమ అనుభవాలను అనుభూతులను పంచు కున్నారు. విద్యార్థులందరూ భవిష్యత్తులో మంచి స్థానాల్లో స్థిరపడాలని ప్రధానోపాధ్యాయులు మనీష్ కుమార్ గారు ఆకాంక్షించారు.

స్వపరిపాలన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా దీపిక డిఈఓ గా లాస్య ఎంఈఓ గా వర్షిత్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గా యశ్వంత్ ఉపాధ్యాయులుగా రుచిత సహస్ర భావన సంజన ప్రణవి వైశాలి రాధిక వర్షిత్ సాకేత్ శ్రీనాథ్ మణికంఠ నితీష్ అఖిల్ ప్రణయ్



సాకేత్ మణిదీప్ వ్యవహరించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం బి. సీతారాములు కే శ్రీనివాస్ జి శ్రీకాంత్ సిహెచ్ పద్మ, పి శారద పాల్గొన్నారు.

## సహస్ర వేదిక్ సేవాసమితి ఆధ్వర్యంలో
# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**వెలుతురు న్యూస్, నారాయణపూర్:** సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో హయత్ నగర్‌కి చెందిన బిల్డర్ గుంజి నరసింహా రావు సహకారంతో సంస్థాన్ న్నాయణపురం మండల కేంద్రంలోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందజేయడం జరిగింది. ఇందులో జడ్.పి.హెచ్.ఎస్ బాల బాలికలు, జడ్.పి.హెచ్.ఎస్ బాలికలు ,ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ విద్యాలయం బాలికలు మొత్తంగా 192 మంది విద్యార్థులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సహస్ర వేదిక్ సేవా సమితి




వ్యవస్థాపకులు కల్లెట్ల అరుణ్ సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు దేశ ప్రయోజనాలు కాపాడే విద్యను అవగతం చేసుకోవాలని గత 12 సంవత్సరాలుగా విద్య విద్యార్థులు అనే విభాగంలో ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని ముందు కూడా కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లురి శివా నంద సాగర్ ,యజ్ఞ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెంకటేష్ గౌడ్, సభ్యులు యాట మహేందర్, విద్యాలయాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యా యులు తదితరులు పాల్గొన్నారు.






# హయత్ నగర్ నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్

**హయత్ నగర్ వెలుతురు మార్చి 01:**
హయత్ నగర్ నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ ప్రదర్శన మరియు అకాడమిక్ ఫెయిర్ ఘనంగా నిర్వయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులు తమ మేథాశక్తితో చంద్రయాన్ -3 ని ఎలా ప్రవేశపెట్టారో, అంతరిక్షంలో ఉన్న గ్రహాల ద్వారా ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో వివిధ రకాల మోడల్స్ భూత, భవిశ్యాత్, వర్తమాన కాలాలలో మనకు సైన్స్ ఎంతగా ఉపయోగపడుతుందో కళ్ళకు కట్టినట్లుగా చిన్నారులు వారి ప్రదర్శనల ద్వారా వివరించారు. మరియు ప్రిప్రేమరీ విద్యార్థులు కూడా వారి ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి.యం. గోపాల్ రెడ్డి గారు, ఎ.జి.యం. రవీంద్ర బాబు గారు హాజరయ్యారు. ఏ.జి.యం. గారు మాట్లాడుతూ మనిషిని చీకట్లో నుంచి వెలుగులోకి తీసుకెళ్ళు సాధనమే సైన్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లావన్యా రెడ్డి, కో- ఆర్డినేటర్స్ మనోహర్ రెడ్డి, వాణి, స్వప్న, వైస్ పిన్సిపల్స్ మానస, లావణ్య, నారాయణ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లి దండ్రులు కూడా జాతీయ సైన్స్ దినోత్సవ ప్రదర్శన పట్లు హర్షం వ్యక్తం చేశారు.

# ఆలస్యం అయితే పరీక్షకు అనుమతి నిరాకరణ నిబంధన ఎత్తివేయాలి

### - బాలల హక్కుల సంక్షేమ సంఘం డిమాండ్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 01:**
ఇంటర్ పరీక్షల్లో ఒక నిముషం లేట్ అయినా అనుమతించేది లేదనే ఉత్తర్వులు వెంటనే ఉపసంహరించుకోవాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. ఇది విద్యార్థుల హక్కులను కాలరాయడమే. ఒక నిమిషం లేట్ అయినా ఇంటర్ పరీక్షల్లో అనుమతించక పోవడంతో చాలా మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయలేక పోతున్నారని, భయభ్రాంతులతో, ఆందోళనతో చదివిన చదువంతా ఈ ఒక్క నిమిషం లేట్ అనే నిబంధన కారణంగా వృథా అవుతుంది అని బాధతో ఆత్మ హత్యలకు పల్పడుచున్నారని బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా గుండు కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ అన్నారు.



ప్రశ్నపత్రాల లీకు కారణం చూపుతూ విద్యార్థులు పరీక్షలు వ్రాయకుండా అడ్డుకోవడం అన్యాయం అని వారన్నారు. అక్రమాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని, అదే సందర్భములో విద్యార్థుల హక్కులను కూడా కాపాడాలని వారన్నారు.

"నిముషం ఆలస్యం అయినా అనుమతి నిరాకరణ" అనే నిబంధన విద్యార్థుల పాలిట శరాఘాతం అవుతుందని, పరీక్ష ప్రారంభ సమయం ఉదయం 9 తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా అనుమతించక పోవడంతో విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురౌతున్నారు. ఏడాదంతా చదివి ఏ విద్యార్థి పరీక్షకు ఆలస్యంగా వెళ్ళాలని కోరుకోడని, రవాణా సౌకర్యాల లేమితోనే ఇలా జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా జైనద్ మండలములో శివకుమార్ అనే విద్యార్థి ఇంట్లో నుండి బయలుదేరి అదిలాబాద్ పట్టణంలోని వినాయక నగర్ చౌరస్తా చేరుకునే సరికి 9 గంటలు కావటం వల్ల పరీక్షా కేంద్రం లోకి అనుమతించరు అని భావించి పరీక్షా కేంద్రం లోకి వెళ్లకుండా నేరుగా సాత్నాల ప్రాజెక్టు లొకి దూకి ఆత్మహత్య చేసుకున్న విషయం ఎంతో కలచి వేసిందనీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక శ్రద్ధతో మానవతా దృక్పథం తో స్పందించి వెంటనే ఒక నిమిషం ఆలస్యం అనే నిబంధనను ఎత్తివేయాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేస్తుంది.


**ఇంటర్ విద్యార్థి శివకుమార్ (ఫైల్ ఫోటో)**

# ఏం పీకడానికి మేడిగడ్డ పర్యటనకు వెళ్లారు?

### మేడిగడ్డను బొందలగడ్డగా మార్చింది మీరు కాదా?
### మీ అవినీతిని పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తారా?
### కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉల్టా ఆరోపణలు చేస్తారా?
### మెడిగడ్డ కుంగినా కెసీఆర్ స్పందించకపోవడం సిగ్గు చేటు
### తెలంగాణ ప్రజలకు బీఆర్ ఎస్ నేతలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి
### కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్ డిమాండ్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 01:**
అవాస్తవాలు చెప్పి తెలంగాణ ప్రజలను మరోసారి తప్పుదారి పట్టించేందుకే.. బీఆర్ ఎస్ నేతలు మెడిగడ్డ ప్రాజెక్టు పర్యటనకు వెళ్లారని అన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్. శుక్రవారం నాడు ఛలో మేడిగడ్డకు బీఆర్ఎస్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇందిరాశోభన్.. మీడియాకు ఒక ప్రకటన విడుదల చేదారు. లక్ష కోట్లు ఖర్చు చేసి కాలేశ్వరం కట్టామని గొప్పలు చెప్పుకున్న బీఆర్ ఎస్ నేతలు.. ప్రాజెక్టు కుంగిపోవడానికి కారకులు ఎవరో ప్రజలకు వివరించాలని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న



తెలంగాణలో ప్రజల ఆశలను, ఆకాంక్షలను కాలేశ్వరం ప్రాజెక్టు కింద సమాధి చేసి, బొందలగడ్డగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎవరి అవినీతి ఎంతో పవర్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాలను తెలంగాణ ప్రజలకు వివరిస్తే బాగుంటుందని అన్నారు. మెడిగడ్డ ప్రాజెక్టు పర్యటన చేపట్టిన బీఆర్ ఎస్ నేతలు..కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉల్టా ఆరోపణలు చేయడం దొంగే దొంగని అరిచినట్టు ఉందని ఆరోపించారు. మేడిగడ్డ కుంగినప్పుడు స్పందించని కేసీఆర్.. ముఖ్యమంత్రి రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర పార్టీల నేతలు కాలేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్ళితే..ఏం పీకడానికి వెళ్లారనడం సిగ్గు చేటని అన్నారు.

మరి.. ఇప్పుడు ఏం పీకించడానికి తమ నేతలను మేడిగడ్డకు పంపారో కేసీఆర్ చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాల మెడిగడ్డ పర్యటనను అడ్డుకున్న బీఆర్ ఎస్ నేతలు.. ఇప్పుడు ఏం ముఖం పెట్టుకొని అక్కడకు వెళ్లారని నిలదీశారు.

బీఆర్ఎస్ నేతల చలో మేడిగడ్డ/పర్యటనకు ఆటంకాలు లేకుండా ప్రభుత్వం అనుమతించడం రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగు తుందనదానికి నిదర్శనమని అన్నారు. ఈ పర్యటనతోనైనా బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డలో తాము చేసిన తప్పులను తెలుసుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.




# పిల్లాయిపల్లి కాల్వ కోసం ప్రయత్నాలు : తిమ్మాపురం మహేందర్ రెడ్డి

### పిలాయిపల్లి కాలువను పరిశీలించిన రామన్నపేట మండలం ఎంపీటీసిల ఫోరం అధ్యక్షులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి

**వెలుతురు న్యూస్ రామన్నపేట యాదాద్రి జిల్లా:**
రామన్నపేట మండలం వెల్లంకి గ్రామం నుండి బయలదేరిన ఎంపీటీసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి,వివిధ పార్టీల నాయకులు మరియు రైతులు పెద్దగుడెం, బండరావిరాల, పిలాయిపల్లి గ్రామాల వద్ద కాలువను పరిశీలించి, వెల్లంకి గ్రామానికి నీటి రాక కోసం ప్రయత్నాలు చేశారు.

తన గ్రామమే గాక తన చుట్టుపక్కల గ్రామాలు కూడా నీరు కావాలని ప్రయత్నిస్తున్నాడు. చేతికి వచ్చిన వరి పంటలు చేజారి పోతున్నామని, ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేసినాడు. రైతులు ఎన్ని బోర్లు వేసినా ఫలితం లేకుండా పోయినాయి. భూగర్భ జనాల్లో అట్టడుగు ప్రాంతాలు ఉన్నాయి. బోర్లు విసివేసి రైతులు అప్పుల పాలవుతున్నారు.

ఈ కార్యక్రమంలో వెల్లంకి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిట పాముల పెద్దులు,వివిధ పార్టీల నాయకులు ఎడ్ల సంజీవరెడ్డి,ఎడ్ల సురేందర్ రెడ్డి, కణతాల భాస్కర్ రెడ్డి, పినికేశి గోపాల్ రెడ్డి,నకరకంటి రవీందర్, పాశం సతీష్ రెడ్డి,పర్నే మాధవరెడ్డి, డిల్లి ప్రమోధర్ రెడ్డి,బండ్ల హరీష్, దోడ రవీందర్ రెడ్డి, పోచబోయిన ప్రశాంత్, పర్నే ఉపేందర్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.




# జాతీయ లోక్ అదాలత్ తేదీ మార్పు

**జహీరాబాద్, 01 మార్చి, వెలుతురు :**
ఈ నెల మార్చి 9న నిర్వహించాల్సిన జాతీయ లోక్ అదాలత్‌ను ప్రభుత్వ సెలవుల దృష్ట్యా మార్చి 16వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని సీనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ కె.సూరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

న్యాయవాదులు, కక్షిదారులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. మార్చి 16న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు, బాధితులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని వారు తెలిపారు.

# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయడానికి అహర్నిశలు కృషి చేసిన బద్దం మహిపాల్

### బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్


**జహీరాబాద్, 01 మార్చి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో మొన్న జరిగిన విజయ సంకల్ప యాత్ర ఎంత విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్ పేర్కొన్నారు. ఈ విజయ సంకల్ప యాత్ర కామారెడ్డి ఎమ్మెల్యే,




వెంకటరమణ రెడ్డి సారథ్యంలో విజయవంతం చేయడానికి జహీరాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి అయిన బద్దం మహిపాల్ అహర్నిశలు కృషి చేశారని బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్ అన్నారు. అదేవిదంగా వారితో పాటు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, మల్లికార్జున్ పాటిల్, నౌబాద్ జగన్, సోమా అనిల్, సురేష్ పూరి, నరేష్ పాటిల్, పూల సంతోష్, మండల అధ్యక్షులు తదితరులు ఈ విజయ సంకల్ప యాత్ర విజయవంతం కావటానికి కృషి చేశారని జ్యోతి పండాల్ అన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్

**సిద్దిపేట టౌన్ వెలుతురు మార్చ్01:**
సిద్ధిపేట పట్టణం నాసర్ పూర్ కాలనీలోని ఒక నిరుపేద కుటుంబానికి చెందిన వంకాయల కనకయ్య అనారోగ్య కారణంగా ఈరోజు మరణించినారు విషయం తెలుసుకన్న కాంగ్రెస్



నాయకులు ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ క్షణం కూడా ఆలోచించకుండా వారి కుటుంబానికి తక్షణ అంత్యక్రియల సహాయం కోసం 10000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాడ సానుబుతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చక్రధర్ గౌడ్ యువసేన ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితులున్నారు.

### ఈనెల 3న విద్యుత్ సరఫరాలో

# అంతరాయం

### విద్యుత్ శాఖ డి ఈ లక్ష్మీనారాయణ

**జహీరాబాద్, 01 ఫిబ్రవరి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ 132/33 కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు నేపథ్యంలో ఈనెల 3న డివిజన్ పరిధిలోని పలు సబ్ స్టేషన్లలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ డీఈ లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఝరాసంగం ఫీడర్ సిటి ఫెయిల్ అయిన కారణంగా దాన్ని మార్చడానికి ఆదివారం ఉదయం 6 గంటల



నుండి 7 గంటల వరకు డివిజన్ పరిధిలోని రంజోల్, పస్తాపూర్, అల్గోల్, దిగ్వాల్, వెంకటాపూర్, సజ్జాపూర్, మాచనూర్, ఝరాసంగం, ఎల్గోయి, జీర్లపల్లి, చీలపల్లి, రాయికోడ్, కర్చల్, మహబద్బూర్, సింగీతం, న్యాల్కల్, హద్నూర్, డప్పూరు, చాల్కి ,మెటల్ కుంట, మామిడిగీ, మీర్జాపూర్, సత్వార్, ధనసిరి , బూచినెల్లి, చిన్న హైదరాబాద్, మల్చల్మ సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని డి ఈ లక్ష్మీనారాయణ కోరారు.









# ప్రయివేటు ఆసుపత్రులు రోగుల హక్కులను కాపాడాలి..

## లింగ నిర్ధారిత పరీక్షలు చేస్తే కఠిన చర్యలు : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జే. వెంకట్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 01:**

హైద్రాబాద్ జిల్లా పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమానులు, మెడికల్ డైరెక్టర్లకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాలతో మినిస్టర్ రోడ్డులోని కిమ్స్ ఆస్పత్రిలో శుక్రవారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. వెంకట్ హాజరై మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లా పరిధిలోని ప్రైవేట్ ఆస్పత్రులు రోగుల హక్కులను పరిరక్షించాలని రోగుల పట్ల మానవీయ కోణంలో ఆలోచించాలని యాజమాన్యాలను కోరారు. ప్రతి ప్రవేట్ ఆసుపత్రి వారు వారి వారి రేట్లైనా తప్పనిసరిగా ఆసుపత్రులలో రోగులకు వారి సహాయకులకు కనబడేటట్లు ఆయా ఆసుపత్రిలో ప్రదర్శించాలని అవే రేట్ల ప్రజలను ప్రతులను ప్రతి సం౹ఎము జూన్ నెలలో తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని వాటిలో పేర్కొన్న విదంగానే వ్యాదిగ్రస్తుల నుంచి చార్జీలను వసూలు చేయాలని డా .వెంకట్ కోరారు.

ప్రతి ఆసుపత్రి రిజిస్ట్రేషన్, రెన్యువల్ తప్పనిసరిగా చేయించుకోవాలని లేనియెడల చట్ట ప్రకారం జరిమానా విధించబడుతుందని తెలిపారు. పొల్యూషన్, బయో మెడికల్, ఫైర్ సర్టిఫికెట్స్, జిహెచ్ఎంసి ఆక్యుపెన్సివ్ సర్టిఫికెట్స్ కలిగి ఉండాలని ప్రైవేట్ క్లినికల్ పస్టాబ్లిష్ మెంటె యాక్ట్ చట్టం ప్రకారం అన్ని రకాల సర్టిపికెట్లు కలిగిలేని నిబంధనలు ఉల్లంఘించి వైద్యం చేసే ఆసుపత్రులు నిబంధనలకు విరుద్ధంగా అధిక చార్జీలు వసూలు చేసే ఆసుపత్రులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

గర్భస్థ లింగనిర్ధారిత నిషేదిత చట్టాన్ని కలెక్టర్ ఆదేశాల ప్రకారం హైదరాబాద్ జిల్లాలో అమలుపరచుటకై పగడ్బందీగా చర్యలు చేపడుతున్నామని చట్టం ను ఉల్లంఘించి అబార్షన్లు నిర్వహించే ఆసుపత్రులను గుర్తించి వాటిని మూసివేనున్నట్లు డాక్టర్ వెంకట్ తెలిపారు. ఆయుష్మాన్ భారత్ లో అన్ని ఆసుపత్రులు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ బర్త్ పోర్టల్ లో వోర్బల్ లో ఏరోజు జరిగిన జనాలను ఆరోజు నమోదు చేయాలని అంటువ్యాధులకు సంబంధించిన వివరాలను హెచ్ ఎం ఐ ఎస్ పోర్టల్ నందు నమోదు చేయాలని అంటువ్యాధులకు సంబంధించిన వివరాలు ప్రతి ఆసుపత్రి యాజమాన్యం ప్రతినెల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు.

ఐ డి ఎస్ పి రిపోర్టులను కూడా ప్రతి ఆసుపత్రి యాజమాన్యం అందజేయాలని డాక్టర్ వెంకట్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 450 మంది సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ప్రైవేట్ ఆసుపత్రుల యజమానుల అధ్యక్షుడు డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలోని ప్రతి ఆసుపత్రి వారు నియమ నిబంధనలను అనుసరించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వారి వారి ఆసుపత్రులు నిర్వహించుకోవాలని కోరారు. తనిఖీలపై వచ్చే అధికారులకు తప్పనిసరిగా ఆసుపత్రి యాజమాన్యాలు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ మినాజ్ జాఫర్, తానా సభ్యులు డాక్టర్ కిషన్ రావు గైనకాలజీ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయమాని, డాక్టర్ నిర్మల ప్రభావతి, డాక్టర్ ఆశ్రిత్ రెడ్డి, డాక్టర్ కల్పన, డాక్టర్ హర్ష, సీనియర్ పబ్లిక్ హెల్త్ అధికారులు జిల్లా స్టాటిస్టికల్ అధికారి ఆనంద్, మలేరియా అధికారి నిరంజన్, మాస్ మీడియా అధికారులు రాములు, ఉప మాస్ మీడియా అధికారులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**గమనిక: హైదరాబాద్ జిల్లా పరిధిలో సంతాన సాఫల్య కేంద్రాలను నిర్వహించే రైతులు తప్పనిసరిగా కమిషనర్ తెలంగాణ ప్రభుత్వం ద్వారా లెవెల్ వన్ సర్టిఫికెట్ పొందిన తరువాతనే సంతాన సాఫల్య కేంద్రాలను ప్రారంభించాలని డాక్టరు వెంకట్ తెలిపారు.**


























# 'పనస' పసందు

## రుచులు

### పనసకాయ కూర

**కావలసిన పదార్థాలు:**
కూర పనస పావుకాయ (పైతొక్క, లోపలి నార తీసేసి, తొనల్ని, గింజల్ని వేరుచేసి విడివిడిగా సన్నగా తరిగి ఉంచుకోవాలి), కారం పావు టీ స్పూను, బెల్లం గోలీకాయంత, పసుపు చిటికెడు, ఉప్పు రుచికి తగినంత, చింతపండు 2 రెబ్బలు, పచ్చికొబ్బరి కోరు 1 కప్పు, ఆవాలు అర టీ స్పూను, కరివేపాకు 4



రెబ్బలు, మెంతులు అర టీ స్పూను, వెల్లుల్లి 6 రేకలు, నూనె 2 టేబుల్ స్పూన్లు.

**పొడికోసం:**
ఎండుమిర్చి 5, ధనియాలు అర టేబుల్ స్పూను, జీలకర్ర 1 టీ స్పూను (ఇవన్నీ వేగించుకోవాలి), ఇంగువ చిటికెడు

**తయారుచేసే విధానం:**
పాన్‌లో గింజల్ని ఉడికించి తీసి పక్క నుంచాలి. అదే పాన్‌లో తొనల ముక్కలు, పసుపు, బెల్లం, కారం, ఉప్పు వేసి ముక్కలు మెత్తబడ్డాక గింజల్ని కలపాలి. కూరలో ధనియాలపొడి మిశ్రమం, చింత పండు, పచ్చికొబ్బరి వేసి కొద్ది నీరు చేరుస్తూ మరికాసేపు ఉడికించాలి. వేరే చిన్న కడాయిలో నూనె వేసి ఆవాలు, మెంతులు, కరివేపాకు, వెల్లుల్లితో తాలింపు పెట్టి కూరలో కలపాలి.

### పనస బూరెలు



**కావలసిన పదార్థాలు:** పనసపండు తొనల ముక్కలు (గింజలు లేకుండా) 2 కప్పులు, బొంబాయి రవ్వ 1 కప్పు, పచ్చికొబ్బరి కోరు 2 టీ స్పూన్లు, జీడిపప్పులు 10, ఉప్పు చిటికెడు, బెల్లం తురుము 200 గ్రా., నూనె వేగించడానికి సరిపడా.

**తయారు చేసేవిధానం:**
పనస తొనలు, కొబ్బరి కోరు, బెల్లం తురుము ఒకదాని తర్వాత ఒకటి వేస్తూ గ్రైండు చేసుకోవాలి. ఈ మిశ్రమంలో బొంబాయి రవ్వ, ముక్కలు చేసుకున్న జీడిపప్పులు, ఉప్పు వేసి ముద్దలా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని పావుగంట పాటు ఫ్రిజ్‌లో లేదా చల్లని ప్రదేశంలో పెట్టాలి. తర్వాత గోలీకాయంత సైజులో ఉండలుగా చేసుకుని నూనెలో దోరగా వేగించుకోవాలి. వీటిని పిల్లలు చాలా ఇష్టంగా తింటారు.

### ఆవపెట్టిన పనసపొట్టు

**కావలసిన పదార్థాలు:**
పనసపొట్టు (రైతు బజార్లలో అమ్ముతారు) 2 కప్పులు, నువ్వులు 1 టేబుల్ స్పూను, ఎండుమిర్చి 5, ఆవపిండి 1 టీ స్పూను, మినప్పప్పు 1 టీ స్పూను, శనగపప్పు 1 టేబుల్ స్పూను, కరివేపాకు 4 రెబ్బలు, కొత్తిమీర తరుగు అర కప్పు, పసుపు అర టీ స్పూను, ఉప్పు రుచికి తగినంత, నూనె 2 టేబుల్ స్పూన్లు.



**తయారుచేసే విధానం:**
పనసపొట్టుని మూడొంతులు నీరున్న పెద్ద పాత్రలో వేసి బాగా కడిగి నీటిపై తేలిన పొట్టును మాత్రం తీసుకోవాలి. ఇందులో తగినంత నీరు, పసుపు, ఉప్పు వేసి ఉడికించి నీరు వార్చి చల్లారనివ్వాలి. 3 ఎండుమిరపకాయలను వేగించి, నువ్వులతో పాటు దంచి, పొడి చేసి పెట్టుకోవాలి. తర్వాత కడాయిలో నూనె వేసి ఎండుమిర్చి, మినప్పప్పు, శనగపప్పు, కరివేపాకు వేగాక ఉడికించిన పనసపొట్టుని కలపాలి. సన్నని సెగమీద నీరంతా ఇగిరిన తర్వాత నువ్వులపొడి మిశ్రమాన్ని కలిపి మరి కొంతసేపు వుంచి దించేయాలి. చల్లారిన తర్వాత ఆవపిండి కలిపి, కొత్తిమీర చల్లి (ఘాటు పోకుండా) కాసేపు మూతపెట్టాలి. ఈ కూర కూడా అన్నంతో చాలా బాగుంటుంది.



### పనస గింజల కూర

**కావలసిన పదార్థాలు:**
పనసగింజలు 1 కప్పు (చిన్న ముక్కలుగా తరగాలి), పునాస మామిడి (ఈ కాలంలో మార్కెట్లో దొరుకుతాయి) తరుగు అర కప్పు, పచ్చిమిర్చి 3, ఉప్పు రుచికి తగి



నంత, నూనె 1 టేబుల్ స్పూను, ఆవాలు + మెంతులు అర టీ స్పూను, ఎండుమిర్చి 3, కరివేపాకు 4 రెబ్బలు, ఉల్లిపాయ తరుగు 2 టేబుల్ స్పూన్లు. పేస్టుకోసం: పచ్చికొబ్బరి కోరు పావుకప్పు, జీలకర్ర పావు టీ స్పూను, పసుపు పావు టీ స్పూను, ఉల్లిపాయ తరుగు 1 టీ స్పూను, లవంగ 1

**తయారుచేసే విధానం:**
పనస గింజల ముక్కల్ని కుక్కర్లో మెత్తగా ఉడికించాలి. తర్వాత అందులోనే మామిడిముక్కలు, ఉప్పు, పచ్చిమిర్చి తరుగు వేసి ఉడికించాలి. మామిడి ముక్క మెత్తబడ్డాక పప్పు గుత్తితో పనస గింజల్ని, మామిడి ముక్కల్ని మెదిపి, పచ్చికొబ్బరి పేస్టుని కలిపి సన్నని సెగపై మరి కొద్దిసేపు ఉంచాలి. వేరే కడాయిలో నూనె, ఆవాలు, మెంతులు, ఎండుమిర్చి, కరివేపాకు, ఉల్లితరుగుతో తాలింపు పెట్టి ఈ మిశ్రమంలో కలపాలి. ఈ కూర అన్నంతో రుచిగా ఉంటుంది.



## అలసట లేకుండా అలవోకగా...

వంట పని సులువుగా ముగించాలంటే వస్తువులన్నీ అందుబాటులో ఉండాలి. కానీ కొన్నిసార్లు సమయానికి అవసరమైనవి చేతికి అందవు. దాంతో చెప్పలేనంత చిరాకు కలుగుతుంది. అలాంటి కొన్ని ఇబ్బందులను అధిగమించే చిట్కాలు ఇవే!

- బటర్: ఫ్రిజ్‌లో ఉంచిన బటర్ ఓ పట్టాన కరగదు. కానీ బ్రెడ్ మీద పూసుకోవాలంటే అది మెత్తబడాలి. అంత సమయం మీ దగ్గర లేకపోతే గాజు గ్లాసులో వేడి నీళ్లు నింపి, వెంటనే పారబోయాలి. అలా వేడెక్కిన గ్లాసును టేబుల్ మీద ఉంచిన బటర్ ప్యాకెట్ మీద బోర్లించాలి. గాజు గ్లాసు వేడికి బటర్ మెత్తబడుతుంది.
- నిమ్మ చెక్క పిండేందుకు ఉపయోగించే పరికరం ఎక్కడ పెట్టామో సమయానికి గుర్తుకు రాదు. అలాంటప్పుడు పరాఠాలు కాల్చే టాంగ్స్ అందుకుని, దాన్లో నిమ్మ చెక్క ఉంచి, నొక్కి చూడండి. తేలికగా రసం పిండుకోవచ్చు.
- భోజనానికి కూర్చున్న తర్వాత ఇంట్లో మజ్జిగ లేదనే విషయం గుర్తుకొస్తుంది. ఇలాంటప్పుడు కంగారు పడిపోకుండా కప్పు పాలలో ఒక చెంచా వెనిగర్ కలపండి. క్షణాల్లో మజ్జిగ రెడీ!
- గుడ్డు తెల్లసొన మాత్రమే సేకరించాలని ప్రయత్నిస్తే, పచ్చసొన కూడా పడిపోయిందా? అయితే పగలగొట్టిన సగం గుడ్డు పెంకుతో పచ్చసొనను తేలికగా సేకరించవచ్చు. ప్రయత్నించి చూడండి!
- చిన్న సైజు సీసాల్లో ఆవాలు, జీలకర్ర నింపడం అగ్ని పరీక్షే! ఇలాంటప్పుడు పేపర్ కవర్‌ను ఓ మూలలో చింపి సీసాలో గరాటా లాగా అమర్చి దినుసులు పోసి చూడండి!
- బంగాళాదుంపలు మొక్క మొలవకుండా ఉండాలంటే వాటిని యాపిల్స్‌తో కలిపి నిల్వ చేయండి!

## నోరూరించే కొబ్బరి చట్నీ

సౌత్ ఇండియన్ డిషెష్ లో చట్నీలు చాలా ఫేమస్. తప్పనిసరిగా సైడ్ డిష్ లలో చట్నీలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంది. ముఖ్యంగా టిఫిన్స్ ఇడ్లీ, దోస, మరియు వడ వంటి వాటికి చట్నీలు తప్పని సరిగా ఉండాలి. వివిధ రకాల చట్నీలను వివిధ రకాల పదార్థాలతో తయారుచేస్తారు. టమోటో, చింతపండు, కొబ్బరి, కొత్తిమీర, మరియు ఎండుమిర్చి మరియు మరికొన్ని ఇతర పదార్థాలతో చట్నీలను తయారుచేస్తారు. ఈ పదార్థాలను సౌత్ ఇండియన్ చట్నీలన్నింటిలో దాదాపు అన్నింటిలో ఉపయోగిస్తారు.



ఇక్కడ ఒక సింపుల్ కొబ్బరి చట్నీని అందివ్వడం జరిగింది. కాస్త వెరైటీగా ఉండటానికి ఈ చట్నీకి కొద్దిగా చిక్కటి పెరుగును చేర్చడం జరిగింది. ఈ చట్నీ రిసిపి దోస, ఇడ్లీ, రైస్ మరియు రోటీలకు మంచి కాంబినేషన్ మరి, ఈ చట్నీ రిసిపిని ఎలా తయారుచేయాలో చూద్దాం..

**కావల్సిన పదార్థాలు:**
ఫ్రెష్ గా తురుమిన కొబ్బరి : 1cup పెరుగుం 2tbsp(బాగా గిలకొట్టాలి) ఆవాలు: 1/2tsp పచ్చిమిర్చి: 8 ఎండుమిర్చి: 2 ఉప్పు: రుచికి సరిపడా ఉద్దిపప్పు: 1tsp

**కోకనట్ మ్యాంగో చట్నీ :** వెజిటేరియన్ వంటలు నూనె: కొద్దిగా నీళ్ళు: కొద్దిగా కరివేపాకు : 2రెమ్మలు కోకొనట్ టమోటో చట్నీ రిసిపి

**తయారుచేయు విధానం:**
1. ముందుగా మిక్స్ జార్లో కొబ్బరి తురుము, పచ్చిమిర్చి, మరియు పెరుగు వేసి, కొద్దిగా నీళ్ళు పోసి బ్లెడ్ చేయాలి . మెత్తగా పేస్ట్ చేయాలి . తర్వాత ఈ మిశ్రమాన్ని ఒక బౌల్లో వేసి పక్కన పెట్టుకోవాలి. 2. తర్వాత పాన్ లో కొద్దిగా నూనె వేసి అందులో ఆవాలు వేసి వేగిన తర్వాత ఎండు మిర్చి, కరివేపాకు వేసి ఒక నిముషం వేగించాలి.రుచికరమైన శెనగపప్పుకొబ్బరి చట్నీ 3. పోపు వేగిన తర్వాత అందులో మిక్సీలో తయారుచేసుకొన్న కర్డ్ కోకనట్ చట్నీ వేసి, మీడియం మంట మీద 5నిముషాలు మిక్స్ చేస్తూ ఉడికించి స్టౌ ఆఫ్ చేయాలి . 4. ఈ చట్నీని సర్వింగ్ బౌల్లో వేసి ఇడ్లీ, వడ లేదా దోస, ప్లెయిన్ రైస్ కు కాంబినేషన్ గా వడ్డించవచ్చు.

## చిటికెలో చేసేద్దాం

# కొత్తిమీర రైస్

లెమన్ రైస్ లాగే అతి త్వరగా తయారయ్యే రైస్ ఐటెం కొత్తిమీర రైస్. దీని రుచి కూడా భలేగుంటుంది. చికెన్ క్రీతో తింటే ఇంకా మజాగా ఉంటుంది.

**కావాల్సిన పదార్థాలు:**
వండిన అన్నం – ఒక కప్పు, కొత్తిమీర తరుగు – ఒక కప్పు, పచ్చిమిర్చి – రెండు, ఉల్లిపాయ – ఒకటి, అల్లం – చిన్న ముక్క, ఆవాలు, జీలకర్ర – చెరో పావు స్పూను, శెనగపప్పు, మినపప్పు – చెరో స్పూను, నెయ్యి – ఒక టీస్పూను, ఉప్పు – ఒక టీస్పూను




**తయారు చేయు విధానం:**
అన్నం వండి పక్కన పెట్టుకోవాలి. అన్నం ముద్దగా కాకుండా పొడిపొడిగా ఉండేలా వండుకోవాలి. ఇప్పుడు కొత్తిమీర తరుగు, అల్లం, పచ్చిమిర్చి కలిపి మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి కాస్త నెయ్యి వేసి అందులో జీడిపప్పు వేయించి తీసేసి పక్కన పెట్టుకోవాలి. అదే నెయ్యిలో ఆవాలు జీలకర్ర, శెనగపప్పు, మినపప్పు వేసి వేయించాలి. తరువాత ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు కూడా వేయించాలి. అనంతరం రుబ్బి పెట్టుకున్న కొత్తమీర మిశ్రమాన్ని వేసి కలపాలి. ఉప్పు కూడా వేయాలి. కొత్తిమీర పచ్చి వాసన పోయేవరకు వేయించాలి. అనంతరం స్టవ్ కట్టేసి కొత్తిమీర మిశ్రమంలో వండి పెట్టుకున్న అన్నాన్ని వేసి బాగా కలపాలి. పైన వేయించిన జీడిపప్పు చల్లి సర్వ్ చేయాలి.

# ఎగ్ నూడుల్స్

**కావలసినవి:** నూడుల్స్ రెండు కేక్‌లు, గుడ్లు మూడు, వెల్లుల్లిపాయలు రెండు (సన్నగా తరిగి), పచ్చిమిర్చి రెండు (సన్నగా తరిగి), మిరియాలపొడి తగినంత, వెనిగర్ టీస్పూను, ఆలివ్ లేదా నువ్వుల నూనె సరిపడా.

**ఆప్షనల్:** కాప్సికం ముక్కలు అరకప్పు, ఉల్లిపాయ ఒకటి (లేదా ఉల్లికాడలుసన్నగా తరిగి) కేరట్ ఒకటి (సన్నగాతరిగి), సోయా సాస్, హాట్ సాస్ (ఏదైనా ఫరవాలేదు) ఒక టీస్పూను, సోంపుగింజలు కొన్ని.



**తయారీ:** నీళ్లల్లో నూడుల్స్‌ను ఉడికించాలి. తర్వాత నీళ్లలో వేసి వడగట్టాలి.

వీటిలో ఒక టీస్పూను నూనె వేసి బాండీలో కాసేపు కలపాలి.

గుడ్డు మిశ్రమాన్ని విడిగా ఒక పాత్రలో తీసి రెడీ పెట్టుకోవాలి.

బాండీలో నూనె వేడి చేసి, అందులో పచ్చిమిర్చి ముక్కలు, సోంపు, వెల్లుల్లి, జాపత్రి వేసి వేగించాలి. అవి చిటపటలాడేటప్పుడు తరిగిపెట్టుకున్న కూరగాయలను వేసి వేగించి తీసి పక్కన పెట్టాలి.

మంట తగ్గించి గుడ్ల మిశ్రమాన్ని బాండీలో పోసి పొడి పొడిలాడేదాకా ఉంచాలి. దానిపై ఉప్పు, మిరియాల పొడి, వెనిగర్ చల్లాలి. ఇతర సాస్‌లను ఉపయోగిస్తున్న పక్షంలో వాటిని కూడా వేయాలి.

అందులో ఉడికించిన నూడుల్స్‌ను వేయాలి. అవసరమనుకుంటే కొద్దిగా ఉప్పు, మిరియాలపొడిని కూడా వేసి మంటను పెద్దగా చేసి రెండు నిమిషాలు వేగిస్తే ఎగ్ నూడుల్స్ రెడీ. వేడి వేడిగా ఉన్నప్పుడే వీటిని తినాలి.

# సగ్గుబియ్యంతో....

## మురుకులు, కిచిడి, వడలు

### మురుకులు



**కావలసిన పదార్థాలు:** బియ్యప్పిండి 3 కప్పులు, సగ్గుబియ్యం 1 కప్పు, కారం 2 టీ స్పూన్లు, నువ్వులు అర కప్పు, వెన్న 4 టేబుల్ స్పూన్లు, నూనె వేగించడానికి సరిపడా, నీరు 2 కప్పులు.

**తయారుచేసే విధానం:** ఒక గిన్నెలో తగినన్ని నీటిలో సగ్గుబియ్యం వేసి కుక్కరులో ఉంచి, ఆవిరిపై 5 విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. తర్వాత ఒక వెడల్పాటి పాత్రలోకి ఉడికిన సగ్గుబియ్యం తీసుకుని అందులో కారం, నువ్వులు, ఉప్పు, బియ్యప్పిండి చేర్చి నీరు కలుపుతూ ముద్దలా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మురుకుల యంత్రం సహాయంతో తిప్పుకుంటూ, నూనెలో దోరగా వేగించుకోవాలి.

### కిచిడి



**కావలసిన పదార్థాలు:** సగ్గుబియ్యం 1 కప్పు, వేగించిన వేరుశనగ పప్పు పొడి అర కప్పు, పచ్చిబఠాణి పావు కప్పు, మొక్కజొన్న గింజలు పావు కప్పు, పచ్చికొబ్బరి తురుము 2 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి 4, పంచదార అర టీ స్పూను, నిమ్మరసం 1 టేబుల్ స్పూను, కొత్తిమీర తురుము 2 టేబుల్ స్పూన్లు, మినప్పప్పు + జీలకర్ర + ఆవాలు పావు టీ స్పూను చొప్పున, నూనె+ నెయ్యి 1 టేబుల్ స్పూను చొప్పున, ఉప్పు రుచికి తగినంత.

**తయారుచేసే విధానం:** సగ్గుబియ్యాన్ని గంటపాటు నీటిలో నానబెట్టాలి. పచ్చిబఠాణి, మొక్కజొన్నల్ని కొద్ది నీటిలో 3 నిమిషాలు ఉడికించి దించేయాలి. కడాయిలో నూనె, నెయ్యి వేసి మినప్పప్పు, ఆవాలు, జీలకర్రతో తాలింపు వేయాలి. పచ్చిబఠాణి, మొక్కజొన్న గింజల్ని కూడా వేగించాలి. నానిన సగ్గుబియ్యం, ఉప్పు వేసి సన్నని మంటపై పది నిమిషాలు ఉంచాలి. తర్వాత వేరుశనగపప్పు పొడి, పచ్చికొబ్బరి తురుము, నిమ్మరసం, కొత్తిమీర వేసి దించేయాలి. ఈ కిచిడి వేడి వేడిగా టమోటా చట్నీతో తింటే చాలా రుచిగా ఉంటుంది.

### వడలు



**కావలసిన పదార్థాలు:** సగ్గుబియ్యం 150 గ్రా., పుల్ల పెరుగు 2 కప్పులు, బియ్యప్పిండి 2 కప్పులు, పచ్చిమిర్చి తరుగు 1 టీ స్పూను, ఉల్లి తరుగు అరకప్పు, కొత్తిమీర తరుగు 1 టేబుల్ స్పూను, ఉప్పు రుచికి సరిపడా, నీరు అరకప్పు, వంటసోడా చిటికెడు, నూనె వేగించడానికి సరిపడా.

**తయారుచేసే విధానం:** సగ్గుబియ్యాన్ని పెరుగులో 6 గంటలు నానబెట్టాలి. నానిన సగ్గుబియ్యంలోనే పచ్చిమిర్చి, ఉల్లి, కొత్తిమీరల తరుగు, ఉప్పు, వంటసోడా, బియ్యప్పిండి చేర్చి నీటితో ముద్దలా కలుపుకోవాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసుకుని, అర చేతిలో వడల్లా వత్తి నూనెలో దోరగా వేగించాలి. ఈ వడలు టమోటా సాస్‌తో చాలా బాగుంటాయి.



# ఈ ఆకుని తిన్నారంటే షుగర్, క్యాన్సర్ మాయం?



బిర్యానీ ఆకు ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ ఆకులో ఉండే రుటిన్, కెఫిన్ ఆమ్లం తదితరాల వల్ల రక్త సరఫరా మెరుగై హైపర్ టెన్షన్ లాంటివి రాకుండా ఉంటాయి. ˆంండెపోటు లాంటి ప్రమాదాలు తగ్గుతాయి. క్యాన్సర్ కణాలను నివారించడంలో ఈ ఆకులు సహాయపడతాయని కొన్ని అధ్యయనాల్లో తేలింది. బిర్యానీ ఆకు వినియోగంతో జలుబు, దగ్గు, గొంతు నొప్పి తదితర శ్వాస కోశ సంబంధిత సమస్యలను కూడా పరిష్కరిస్తుంది. దీనిలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాల వల్ల వాపులు, నొప్పులు తగ్గుతాయి. కీళ్ల నొప్పి, ఆర్థరైటిస్ లాంటి వాటిని తగ్గించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఈ ఆకులు బాగా పని చేస్తాయి. రోజూ వీటితో చేసుకున్న టీ తాగడం వల్ల ఊబకాయం, అధిక బరువు సమస్యలు తగ్గుముఖం పడతాయి. ఈ ఆకుల్ని నీటిలో మరిగించి టీలా తాగడం వల్ల తిన్న ఆహారం తొందరగా జీర్ణం అవుతుంది. పొట్ట ఆరోగ్యం బాగుపడి జీవ క్రియ మెరుగవుతుంది. ఈమధ్య కాలంలో వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లలు కూడా డయాబెటిస్ బారిన పడుతున్నారు. ఈ వ్యాధిలో బాధితుల రక్తంలో చక్కెర స్థాయి అనియంత్రితంగా పెరగడం ప్రారంభమవుతుంది. అందుకే మధుమేహాన్ని నియంత్రించడం చాలా ముఖ్యం. మధుమేహం అదుపులో ఉండాలంటే పలావు ఆకుల రసాన్ని సేవించవచ్చు. దీని కోసం ఒక పాన్లో ఒక గ్లాసు నీటిని వేడి చేయండి. ఈ నీటిలో 2-3 పలావ్ ఆకులను వేసి సుమారు 5 నిమిషాలు మరిగించాలి. తర్వాత వడపోసి గోరువెచ్చగా తాగాలి. దీన్ని రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పలావ్ ఆకులను తీసుకోవడం వల్ల మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకుల్లో ఉండే పాలీఫెనాల్స్ గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అంతేకాదు శరీరంలోని ఇన్సులిన్ లెవల్స్ ను బ్యాలెన్స్ చేస్తుంది. దీని రెగ్యులర్ వినియోగం రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది.

# ఈ ఆహారాలు తింటే ఇన్‌ఫెక్షన్స్ దరి చేరవు..

## ధర కూడా తక్కువే కానీ పట్టించుకోరు..!

సీజన్? మారినప్పుడల్లా వ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవాళ్లు తరచుగా వ్యాధులబారిన పడుతుంటారు. ఇలాంటి వారు ట్యాబ్లెట్లపై ఆధారపడకుండా సూపర్? డైట్?ని మెయింటెన్? చేయాలి. ప్రతి సీజన్?లో లభించే కొన్ని అద్భుతమైన కూరగాయలు, పండ్లు ఉంటాయి. వాటి ప్రయోజనాలను గుర్తించి డైట్?లో ఉండే విధంగా ప్లాన్ చేసుకోవాలి. బాడీలో ఇమ్యూనిటీ పవర్? అధికంగా ఉంటే ఏ వ్యాధి ఏమీ చేయలేదు. అందుకే ఈ రోజు అలాంటి ఐదు సూపర్? ఫుడ్స్? గురించి తెలుసుకుందాం.

**వెల్లుల్లి :** వెల్లుల్లిలో ఆయుర్వేద గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీనిని ఆయుర్వేద మందులలో కూడా వాడుతారు. వెల్లుల్లి ఘాటైన వాసనను కలిగి ఉంటుంది. కానీ ఇది చాలా ఆరోగ్య సమస్యలను నయం చేస్తుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ మైక్రోబయల్, రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలు కలిగి ఉంటాయి. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకుంటే జలుబు, ఫ్లూ, దగ్గు వంటి సీజనల్ సమస్యలు తగ్గుతాయి.

**పాలకూర :** పాలకూర ప్రతి సీజన్?లో లభిస్తుంది. ఇది ఒక ఆకుకూర కాబట్టి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. విటమిన్ ఎ, సి, ఇ, యాంటీఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్ అధికంగా లభిస్తాయి. ఇవన్నీ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి పనిచేస్తాయి. అందుకే ప్రతిరోజు ఆహారంలో పాలకూరతో చేసిన వంటకాలు ఉండాలని గుర్తుంచుకోండి. ఒకే కర్రీ రోజు తింటే ఎవరికైనా బోర్? కొడుతుంది అందుకే దీంతో రకరకాల ఐటమ్స్? తయారుచేసుకుని తినాలి.

**స్ట్రాబెర్రీలు :** స్ట్రాబెర్రీలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. ఇది తెల్లరక్తకణాల అభివృద్ధికి దోహదపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు ఇమ్యూనిటీ పవర్?ను అమాంతం పెంచేస్తాయి. వీటిని నేరుగా తినవచ్చు. ఇవి చలికాలంలో మార్కెట్?లో ఎక్కువగా కనిపిస్తాయి. కొంచెం ధర ఎక్కువైనా ప్రతిరోజు తినేలా చూసుకోవాలి.

**అస్పరాగస్ :** అస్పరాగస్ చలికాలం తరువాత దొరుకుతుంది. ఇందులో విటమిన్-ఎ, సి, కె తో పాటూ ఫోలేట్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి.

**బ్రోకలీ :** బ్రోకలి పోషకాల పవర్ హౌస్ అని చెబుతారు.



ఇందులో విటమిన్-ఎ, సి, ఇ పుష్కలంగా ఉంటాయి. అలాగే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు అధిక మోతాదులో లభిస్తాయి. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ, రోగనిరోధకశక్తి గుణాలకు ప్రసిద్ది చెందిన సల్ఫోరాఫేన్ ను కలిగి ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలంగా మార్చి రోగాలు దరిచేరకుండా కాపాడుతుంది. అందుకే ప్రతిరోజు డైట్?లో ఉండే విధంగా చూసుకోవాలి.

# నోటి దుర్వాసనకు నిమిషాల్లో చెక్..!

## ఈ టిప్స్ ఫాలో అయితే చాలు..



మనలో చాలామంది నోటి దుర్వాసనతో బాధపడుతుంటారు. నోటి దుర్వాసన వస్తుంటే ఎవరితోనైనా మాట్లాడాలంటే ఇబ్బందిగా అనిపిస్తుంది. నోటి దుర్వాసనకు ప్రధాన కారణం సరిగ్గా బ్రష్ చేయకపోవడం.

అయితే అలా కాకుండా పొట్టను సరిగ్గా శుభ్రం చేయకపోతే కూడా నోటి దుర్వాసన వస్తుంది. అయితే,



నోటి దుర్వాసనను పోగొట్టే కొన్ని ఇంటి చిట్కాలు కూడా ఉన్నాయి. ఇలాంటి చిట్కాలు మనందరికీ మన నోటిని శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది.

నోటి దుర్వాసన పోవడానికి ఉప్పు నీటితో నోటిని శుభ్రం చేసుకోండి. ఉప్పు నీటితో పుక్కిలించడం వల్ల నోటిలో పేరుకున్న బ్యాక్టీరియా తొలగిపోతుంది, ఇది నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. అలాగే, నోటి దుర్వాసనకు పసుపు కూడా పనిచేస్తుంది. పసుపులో కర్కుమిన్ ఉంటుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించడంలో సహాయపడుతుంది. పసుపు దంతాల పసుపు పొరను శుభ్రం చేయడానికి సహాయపడుతుంది.

గ్రీన్ టీ తీసుకోవడం వల్ల నోటి దుర్వాసన తగ్గుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు నోటి దుర్వాసనను తొలగించడంలో సహాయపడతాయి. అలాగే, నోటి దుర్వాసనను పోగొట్టడానికి మీరు పుదీనాను కూడా ఉపయోగించవచ్చు. దీని కోసం, ఆకులను నమలండి లేదా పుదీనా టీతో పుక్కిలించండి.

భోజనం చేశాక ఒకటి రెండు లవంగాలను నోట్లో వేసుకుని చాలా సేపు అలాగే చప్పరించాలి. దీంతో నోటి దుర్వాసనను తగ్గించుకోవచ్చు. లవంగాల్లో ఉండే పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్లు క్రిములను నాశనం చేసి నోటి దుర్వాసనను తగ్గిస్తాయి. ఆహారంలో క్యాప్సికమ్, బ్రొకోలిలను భాగం చేసుకోవాలి. వీటిలో ఉండే విటమిన్ సి క్రిములను చంపేస్తుంది. దీంతో నోరు దుర్వాసన రాకుండా ఉంటుంది. అయితే, దంతాలు, నోటిని సరిగా శుభ్రం చేసుకోకపోవడం నోటి దుర్వాసనకు కారణం కావొచ్చు. లేదంటే తరచూ నోరు పొడిబారడం కూడా. చిగుళ్ల సమస్యలు, దంతాల్లో క్యావిటీ, ఉల్లి, వెల్లుల్లి ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా నోటి దుర్వాసనకు కారణం అవుతుంది. డయాబెటిస్, సల్ఫర్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం, ధూమపానం మరియు మద్యం, ఒత్తిడి, ఆందోళన, వంటివి కూడా నోటి దుర్వాసనకు కారణం అవుతాయి. ఈ కారణాలను కూడా గమనించి నడుచుకోవటం వల్ల నోటి దుర్వాసన రాకుండా ఉంటుంది.

# లీప్ ఇయర్ అంటే? ఫిబ్రవరిలో 29 రోజులు లేకపోతే? ఇంట్రస్టింగ్ సంగతులు




భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి 365 రోజులు పడుతుందని అందరికీ తెలుసు. నిజానికి భూమి సూర్యుని చుట్టూ తన కక్ష్యను పూర్తి చేయడానికి 365 రోజులు, ఐదు గంటలు, నలభై ఎనిమిది నిమిషాలు,నలభై ఆరు సెకన్లు పడుతుంది. కాబట్టి, దాదాపు ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి అదనంగా ఒక రోజు వస్తుంది. అలా 366 రోజులు ఉండే సంవత్సరాన్నే లీప్ ఇయర్ అంటాం. అలా 2024 ఏడాదికి 366 రోజులుంటాయి.

**లీప్ ఇయర్ ఎందుకు వస్తుంది?**

ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి లీప్ సంవత్సరం వస్తుంది అనుకున్నాం కదా! లీప్ సంవత్సరాన్ని నాలుగుతో భాగిస్తే శేషం ఖచ్చితంగా సున్నా వస్తుంది. కానీ 100తో కూడా భాగింపబడితే మాత్రం అది లీప్ సంవత్సరం కాదు. ప్రతీ ఏడాదిలా కాకుండా లీప్ ఫిబ్రవరి నెలలో 29 రోజులుంటాయి

**నాలుగేళ్లకొకసారి లీప్ డే ఉంటుందా? ఇంట్రస్టింగ్ లెక్కలు**

అయితే, ప్రతి నాలుగు సంవత్సరాలకు లీప్ డే జోడించడదనీ, క్యాలెండర్‌ను 44 నిమిషాలు పొడిగింపు మాత్రమే ఉంటుందని వాషింగ్టన్ డీసీలోని నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ మ్యూజియం నిపుణులు అంటున్నారు. కాలక్రమేణా, అంటే వేసవి నవంబర్‌లో వస్తుందని బర్మింగ్‌హామ్‌లోని అలబామా విశ్వవిద్యాలయ ఫిజిక్స్ బోధకుడు యూనాస్ ఖాన్ అన్నారు. ఈ క్రమంలోనే దాదాపు నాలుగేళ్లకొకసారి లీప్ ఇయర్ వస్తుందనీ, 1700, 1800, 1900 సంవత్సరాల్లో లీప్ డే లేదని తెలిపారు. 2000 సంవత్సరంలో ఒక లీప్ డే ఉంది, ఎందుకంటే ఇది 100, 400 రెండింటితో భాగించబడే సంవత్సరం. అలాగే తరువాతి 500 సంవత్సరాలలో 2100, 2200, 2300 , 2500లో కూడా లీప్ డే ఉండదు. మళ్లీ 2028, 2032, 2036లో లీప్ డేస్ ఉంటాయి. లీప్ డే ఆలోచన కాలక్రమేణా క్యాలెండర్ మార్పు అభివృద్ధి చెందిందని నిపుణులు అంటున్నారు.

**లీప్ డే కలపపోతే ఏంటి?**

భూమి తన చుట్టూ తాను తిరిగేందుకు ఒ?క రోజు, అంటే 24 గంటల సమయం పడుతుంది. అలాగే భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి 365 రోజుల 5 గంటల 48 నిమిషాలు పడుతుంది. అంటే పావు రోజు సమయం కిందకి వస్తుంది. పావు రోజుని కలపడం కుదరదు కనుక నాలుగేళ్ల పాటు నాలుగు పావు రోజులు కలిపితే ఒక రోజు అవుతుంది. ఫిబ్రవరిలో తక్కువ రోజులు ఉండటంతో అదనంగా వచ్చిన ఒక రోజుని ఫిబ్రవరిలో నెలలో పెట్టారు. ఈ లీప్ డే లేకపోతే, రైతులు సరైన సీజన్‌లో నాటడానికి ఇబ్బంది పడవచ్చంటారు ఖాన్. అంతేకాదు క్రిస్మస్ వేసవిలో వస్తుంది. అప్పుడు స్నో ఉండదూ.. క్రిస్మస్ ఫీలింగూ ఉండదు అంటారాయన.

నాసా ప్రకారం ప్రతి క్యాలెండర్ సంవత్సరం 365 రోజుల కంటే దాదాపు ఆరు గంటలు ఎక్కువ. ఈ నేపథ్యంలో నాలుగేళ్లకొకసారి ఈ అదనపు రోజు కలపకపోతే రుతువుల్లో మార్పులొస్తాయని నాసా చెబుతోంది. వేసవి కాలం మధ్యలో శీతాకాలం వచ్చే అవకాశం ఉంటుంది. నాలుగేళ్లకి ఒకసారి ఫిబ్రవరిలో 29 రోజులు వచ్చే విధంగా గ్రెగెరియన్ క్యాలెండర్‌ను రూపొందించారు. ఇది కూడా లెక్కల ఆధారంగా ఉంటుంది. ఈక్వినాక్స్ అయనాంతం వంటి వార్షిక సంఘటనలకు నెలలు కనెక్ట్ అయ్యేలా చూసుకోవడానికి ఈ అదనపు రోజు ఉపయోగిస్తారని కాలిఫోర్నియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని జెట్ ప్రొపల్షన్ లాబొరేటరీ తెలిపింది.

# ఒకప్పుడు షేర్ ధర రూ.2,700.. ఇప్పుడు 'జిరో'.. భారీగా నష్టపోయిన ఇన్వెస్టర్లు..





అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ క్యాపిటల్ లిమిటెడ్ స్టాక్ మార్కెట్ నుంచి త్వరలో డీలిస్ట్ అవ్వబోతుంది. రిలయన్స్ క్యాపిటల్‌ను హిందూజా గ్రూప్ కంపెనీ ఇండస్ఇండ్ ఇంటర్నేషనల్ హెూల్డింగ్స్ కొనుగోలు చేసిన తరుణంలో తాజా పరిణామం చోటుచేసుకుంది.

ఇకపై దేశీయ స్టాక్ మార్కెట్లలో రిలయన్స్ క్యాపిటల్ షేర్లు ట్రేడ్ అవ్వవు. ఎందుకంటే కంపెనీ కొత్త యజమాని హిందూజా గ్రూప్ షేర్లను డీలిస్ట్ చేయాలని నిర్ణయించటమే దీనికి ప్రధాన కారణం. వాస్తవానికి 2008లో కంపెనీ షేర్ ధర ఒక్కోటి రూ.2,700 కంటే ఎక్కువగా ఉంది. అయితే ప్రస్తుతం షేర్ ధర దాదాపు 99 శాతం క్షీణించి రూ.11 వద్ద ఉంది. షేర్ల డీలిస్టింగ్ జరిగితే ఈక్విటీ షేర్ హెూల్డర్ల ఇన్వెస్ట్‌మెంట్ సున్నా కాబోతోంది.

కొత్తగా కొనుగోలు చేసిన కంపెనీ పాత కంపెనీలోని ఇన్వెస్టర్లకు ఎలాంటి వాటాలు ఇవ్వబోదని వెల్లడైంది. దీనివల్ల అనిల్ అంబానీ కంపెనీలో షేర్లు కలిగి ఉన్న వ్యక్తులకు భారీగా నష్టం జరగనుంది. ఇప్పటికే రిలయన్స్ క్యాపిటల్‌పై నియంత్రణ సాధించేందుకు హిందూజా గ్రూప్ కంపెనీ ఇండస్ఇండ్ ఇంటర్నేషనల్ హెూల్డింగ్స్ సమర్పించిన రూ.9,650 కోట్ల రిజల్యూషన్ ప్లాన్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్(ఎన్‌సీఎల్‌టీ) గత మంగళవారం ఆమోదించింది.


ఇందులో రుణదాతలు 63 శాతం బకాయి నష్టాన్ని భరించాల్సి ఉంటుంది. అలాగే కంపెనీకి వ్యతిరేకంగా క్లెయిమ్ చేసిన మొత్తం రూ.38,526.42 కోట్లలో రూ.26,086.75 కోట్ల క్లెయిమ్‌లను మాత్రమే ట్రిబ్యునల్ ఆమోదించింది.

# ఒప్పో నుంచి ఎఫ్25 ప్రో 5జి



న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ ఒప్పో మధ్య స్థాయి 5జి సెగ్మెంట్‌లో ఎఫ్25 ప్రో 5జిని విడుదల చేసింది. దీని ప్రారంభ ధరను రూ.23,999గా నిర్ణయించింది. 6.7 అంగుళాల అమోలెడ్ డిస్ప్లే కలిగిన ఈ ఫోన్ 64 మెగా ఫిక్సల్ ప్రధాన కెమెరాతో ఆవిష్కరించింది. బ్లూ, లావా రెడ్ రంగుల్లో తయారు చేసిన ఈ ఫోన్ మార్చి 5 నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో అమ్మకాలను ప్రారంభించనున్నట్లు తెలిపింది.





# ధర్మ సందేహాలు

వ్యాసుడు చెపుతుంటే వినాయకుడు ఘంటం ఎత్తకుండా వ్రాసింది మన భారత దేశ చివర గ్రామమైన "మాన"లో. హిమాలయాల్లో ఉంది ఈ గ్రామం. భదిరినాత్ వెళ్ళినవారు తప్పని సరిగా ఈ గ్రామాన్ని దర్శిస్తారు. "జయ" కావ్య మనే మహాభారతాన్ని వినాయకుడు వ్యాసును

పలుకు ప్రకారం రాస్తుంటే పక్కన ప్రవహిస్తున్న సరస్వతి నది తన పరుగుల, ఉరుకుల శబ్దాలకి అంతరాయం కలగకూడదని మౌనం వహించి ప్రవహిస్తుంది. ఈ అద్భుతాన్ని మీరు ఇప్పుడు కూడా చూడవచ్చు. ఆ ప్రదేశాన్ని దాటగానే మళ్లి గలగలలు.

### పిల్లలకు పుట్టు వెంట్రుకలు ఎప్పుడు తీయాలి?

పిల్లలకు '9 ' వ నెలలో కాని, '11 'వ నెలలో కాని, '3 'వ సంవత్సరం లో కాని తీయవలెను.

### పిల్లలకు అన్నప్రాసన ఎన్నో నెలలో చేయాలి ?

ఆడ పిల్లలకు '5 ' వ నెలలో, మగ పిల్లలకు '6 ' వ నెలలో అన్న ప్రాసన చేయాలి.

### పంచామృతం, పంచగవ్యములు అని దేనిని అంటారు?

ఆవు పాలు,ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, పంచ దార, వీటిని పంచామృతం అని,

ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, ఆవు పేడ, ఆవు మూత్రము, వీటిని పంచగవ్యములు అంటారు.

### ద్వారానికి అంత ప్రాముఖ్యం ఎందుకు ఇస్తారు?

ద్వారానికి పైనున్న కమ్మి లక్ష్మి స్వరూపము, అందుకే దానికి మామిడి తోరణం కడతారు. క్రింద కమ్మి పవిత్ర మైనది, కనుక దానికి పసుపు రాస్తారు. శాస్త్ర పరంగా చెప్పాలంటే గడప కు పసుపు రాయడం వల్ల క్రిమి కీట కాలు, విష పురుగులు ఇంట్లోకి రాకుండా ఉండటానికి అనుకోవచ్చు.

### తీర్థాన్ని మూడుసార్లు తీసుకుంటారు. ఎందుకు?

తొలితీర్థము శరీర శుద్ధికి,శుచికిరెండవ తీర్థం ధర్మ,న్యాయ ప్రవర్తనకు మూడవ తీర్థం పవిత్రమైన పర మేశ్వరుని పరమ పదము కొరకు.

తీర్థ మంత్రం:

అకాల మ్రుత్యుహరణం సర్వవ్యాది నివారణం
సమస్త పాప శమనం విశ్నుపాదోధకం శుభం.

### స్నానము ఎలా చేయవలెను?

నదిలో ప్రవహామునకు ఎదురుగ పురుషులు, వాలుగ స్త్రీలు చేయవలెను.

చన్నీటి స్నానము శిరస్సు తడుపుకొని, వేడి నీటి స్నానము పాదములు తడుపుకొని ప్రారంబించ వలెను.

స్నానము చేయునపుడు దేహమును పై నుండి క్రిందకు రుద్దు కొనిన కామేచ్చ పెరుగును. అడ్డముగా రుదుకోనిన కామేచ్చ నశించును.

సముద్ర స్నానము చేయునపుడు బయట మట్టిని లోపలి వేయవలెను. నదులలో, కాలువలు, చెరువులలో చేయునపుడు లోపల మట్టిని ముమ్మారు బయట వేయ వలెను.(అవి పూడి పోకుండా ఉండటానఇకి)

### ఏ ప్రదేశాల్లో జపం చేస్తే ఎంత ఫలితము ఉంటుంది?

గృహంలో ఎంత చేస్తే అంత ఫలితం ఉంటుంది. నది ప్రాంతంలో చేస్తే రెట్టింపు ఫలితం వస్తుంది.

గోశాలలో చేస్తే వంద రెట్లు, యాగశాలలో అంతకు మించి ఫలితం వస్తుంది. పుణ్య ప్రదేశాల్లో,

దేవాతా సన్నిదిలోను చేస్తే పదివేల రెట్లు వస్తుంది. శివసన్నిదిలో చేస్తే మహోన్నతమైన ఫలం వస్తుంది. పులి తోలు మీద కుర్చుని జపిస్తే మోక్షం కలుగుతుంది. అలాగే వెదురు తడక మీద కుర్చుని జపం చేస్తే దరిద్రం ఆవహిస్తుంది.

రాతి మీద కుర్చుని జపిస్తే రోగాలు వస్తాయి. నేల మీద కూర్చొని చేస్తే దుఖము, గడ్డి మీద చేస్తే కీర్తి నాశనం అవుతుంది.

### పూజగది తూర్పు ముఖంలో ఉండాలని ఎందుకు అంటారు?

తూర్పునకు అధిపతి ఇంద్రుడు, ఉత్తరానికి అధిపతి కుబేరుడు. అందుకే పూజగది తూర్పుముఖంగా కాని, ఉత్తర ముఖం గా కాని ఉండాలని అంటారు. దక్షిణానికి అధిపతి యముడు. అందుకే దక్షిణ ముఖంగా ఉండకూడదని అంటారు.

### ఏ ఏ సమయాల్లో ఏ దేవుణ్ణి పూజించాలి?

సూర్య భగవానుని 4.30 నుంచి ఆరులోగా పూజించాలి. ఈ సమయంలో పూజ శ్రీ రాము నికి, శ్రీ వెంకటేశ్వరునికి కూడా ప్రీతి. ఆరు నుంచి ఏడున్నర వరకు మహాశివుడ్ని, దుర్గను పూజించిన మంచి ఫలము కలు గును. మధ్యాహ్నము పన్నెండు గంటలప్పుడు శ్రీ ఆంజనేయ స్వామిని పూజించిన హనుమ కృపకు మరింత పాత్రు లగుదురు. రాహువునకు సాయంత్రము మూడు గంట లకు పూజించిన మంచి ఫలితము కలుగుతుంది. సాయంత్రం ఆరు గంటల సమయాన అనగా సూర్యాస్త మయమున శివపూజకు దివ్యమైన వేల.రాత్రి ఆరు నుంచి తొమ్మిది వరకు లక్ష్మీదేవిని పూజించిన ఆమె కరుణ కటాక్షములు ఎక్కువగా ఉంటాయి. తెల్లవారు జామున మూడు గంటలకు శ్రీమహా విష్ణువును పూజిస్తే వైకుం టవాసుడి దయ అపారంగా ప్రసరిస్తుంది.

### హనుమంతునకు, సువర్చాలకు వివాహం జరిగిందా?

కొన్ని ఆలయాల్లో ఏకంగా వివాహం కూడా జరిపి స్తున్నారు. హనుమంతుడు బ్రహ్మచారి. సూర్యుని కుమార్తె పేరు సువర్చల. హనుమ సూర్యుని వద్ద విద్యా బ్యాసం చేశాడు. ఆ సమయంలో సువర్చల హనుమని ఇష్టపడింది. విషయం తెలిసిన సూర్యుడు

విద్యాభ్యాసం అనంతరం హనుమని గురుదక్షిణగా సువర్చలాను వివాహమాడమన్నాడు. హనుమ కలియు గాంతం వరకు ఆగమన్నాడు.

ఆ తర్వాత వివాహం చేసుకుంటానని చెప్పాడు. కాబట్టి సువర్చలను హనుమ కలియుగం అంతమైన తర్వాతే వివాహం చేసుకుంటాడు. ఇచ్చిన మాట ప్రకారం, సూర్యునికిచ్చిన గురుదక్షిణ ప్రకారం.

### ఈశాన్యాన దేవుణ్ణి పెట్టె వీలులేకపోతే?

మారిన జీవన పరిణామాల దృష్ట్యా, ఉద్యోగ నిర్వహ నలవల్ల ఎక్కడికైనా వెళ్ళవలసి వస్తుంది. అలాంటప్పుడు దేవుణ్ణి ఈశాన్యాన పెట్టుకునే అవకాశం ఉండకపోవచ్చు. అలాంటప్పుడు దేవుడు పశ్చిమాన్ని చూసేలా ఏర్పాటు చేసుకోవాలి.

### పిల్లలు లేని వారు సుబ్రమణ్యస్వామిని ఎందుకు పూజిస్తారు?

పార్వతి,పరమేశ్వరులను దర్శించడానికిఅనేక మంది తాపసులు కైలసానికి వస్తారు.అందులో దిగంబర ఋషులు ఉండటంతో

సుబ్రమణ్యస్వామి హేళనగా నవ్వాడు. దానికి పార్వ తిదేవి పుత్రుని మందలించి, మర్మాంగాలు సృష్టి వృద్ధి కోసం సృష్టించినవి,

జాతికి జన్మస్థానాలు అని తెలియచెప్పింది. తల్లి జ్ఞాన భోధతో సుబ్రమణ్యస్వామి సర్పరూపం దాల్చాడు కొంతకాలం. జీవకణాలు పాముల్లా ఉంటాయని మనకు తెల్సిందే. ఆ తర్వాత వాటికి అధిపతి అయాడు. అందు వల్లే జీవకణాల అధిపతి అయిన సుబ్రమణ్యస్వామి ని పూజిస్తే పిల్లలు పుట్టని దంపతులకు సంతానం కలు గుతుంది.

### మహాభారాతాన్ని వినాయకుడు ఎక్కడ వ్రాశాడు?

వ్యాసుడు చెపుతుంటే వినాయకుడు ఘంటం ఎత్త కుండా వ్రాసింది మన భారత దేశ చివర గ్రామమైన "మాన"లో. హిమాలయాల్లో ఉంది ఈ గ్రామం. భదిరి నాత్ వెళ్ళినవారు తప్పనిసరిగా ఈ గ్రామాన్ని దర్శి స్తారు. "జయ" కావ్యమనే మహాభారతాన్ని వినాయ కుడు వ్యాసును

పలుకు ప్రకారం రాస్తుంటే పక్కన ప్రవహిస్తున్న సరస్వతి నది తన పరుగుల,ఉరుకుల శబ్దాలకి అంత రాయం కలగకూడదని మౌనం వహించి ప్రవహిస్తుంది. ఈ అధ్భుతాన్ని మీరు ఇప్పుడు కూడా చూడవచ్చు. ఆ ప్రదేశాన్ని దాటగానే మళ్లి గలగలలు.

### శ్రీకృష్ణుడు నెమలి పించాన్ని ఎందుకు ధరిస్తాడు?

సృష్టిలో సంభోగం చెయ్యని ప్రాణి నెమలి మాత్రమే. శ్రీ కృష్ణుని పదహారువేలమంది గోపికలు. అన్నివేల మంది భామలతో శ్రీ కృష్ణుడు సరససల్లాపాలు మాత్రమే చేశాడు. అల్లరి చేసి ఆడాడు. అంతవరకే మెలిగాడు. ఆవి షయాన్ని తెలియచేయడమే శ్రీకృష్ణుడి

పైనున్న నెమలిపించం భావం. శ్రీకృష్ణుడు కొంటె వాడు మాత్రమే. అయితే శ్రీకృష్ణుడు భోగిగా కనిపించే యోగీశ్వరుడు. వారందరితో పవిత్ర స్నేహసన్నితంగా ఉన్నానని పదపదే చెప్పడమే నెమలిని ధరించడం. నెమలి అంత పవిత్ర మయినది కనుకే మన జాతీయపక్షి అయింది.

### అయిదో తనమంటే?

ముత్తయిదువ అని అర్థం. పసుపు, కుంకుమ, గాజులు, మెట్టెలు, మాంగల్యం. స్త్రీ ఈ అయిదు అలంక రణలతో కల కల లాడుతుండాలి. స్త్రీకి వివాహం అయిన తర్వాతే మెట్టెలు, మాంగల్యం వస్తాయి.

### స్త్రీలు జుట్టు విరబోసుకొని ఎందుకుండరాదు?

ఈ చర్య పిశాచాలకు ఆహ్వానం వంటిది. అనేక దుష్ట గ్రహాలూ ఆ సమయంలో ఆవహించి కల్లోలపరిచే శక్తి జుట్టు విరబోసుకున్నప్పుడే వాటికి వస్తుంది. దానికి తోడు విరబోసుకున్న స్త్రీని చూసిన పురుశిడికి ఆ స్త్రీమీద కామం కలుగుతుంది. తద్వారా కుటుంబ సమస్యలు వస్తాయి. అలాగే జుట్టు విరబోసుకు తిరుగుతుంటే లక్ష్మిదేవి అక్కకు కూడా ఆహ్వానమే.

### దేవతల వాహనములు

| దేవతామూర్తులు | వాహనములు |
|---|---|
| గంగానది | మొసలి |
| యమునానది | తాబేలు |
| ఇంద్రుడు | ఐరావతం |
| చంద్రుడు, వాయుదేవుడు | లేడి |
| శివుడు | వృషభము |
| శని | కాకి, గ్రద్ద |
| సూర్యుడు | ఏడుఅశ్వాలు పూన్చిన రథం |
| రతిమన్మదులు | చిలుక |
| సరస్వతి,బ్రహ్మదేవుడు | హంస |
| లక్ష్మి దేవి | గుడ్లగూబ |
| పార్వతిదేవి | సింహము |
| అమ్మవారు | పెద్ద పులి |
| హనుమంతుడు | ఒంటె |

### ధర్మ, న్యాయ శాస్త్రాల్లో గర్భ స్రావం

ఇష్టంగా కాని, పరిస్థితులను బట్టి కాని ఎ స్త్రీ అయిన గర్భ స్రావం చేయిన్చుకోన్నచో ఆ పాపానికి ప్రాయశ్చితము లేదు. బ్రహ్మ హత్యా పాతకం కంటే రెండు రెట్లు అధికం. కాబట్టి దానికి కారణమైన మగ వానికి నాలుగు రెట్లు పాపాము.

### యజ్ఞోపవీతము నందు 9 పోగులేమిటి?

యజ్ఞోపవీతము తొమ్మిది పోగుల్లో తొమ్మిది దేవ తలు ఉంటారు. బ్రహ్మ , అగ్ని, అనంతుడు, చంద్రుడు, పిత్రు దేవతలు, ప్రజా పతి వాయువు, సూర్యుడు , సర్వ దేవతలు నివశిస్తారు.

### సంధ్యా వందనము ఏ సమయంలో చేయాలి?

సూర్యోదయానికి అరగంట ముందు అంటే ఒకట్టి న్నర గడియల ముందు నక్షత్రములు సమాప్తమవు తాయి. కాబట్టి సూర్యోదయానికి అరగంట ముందు కాలం లోనే సంధ్యోపాసనం చేయాలి.

### పంచామృతము ఎలా తయారు చేయాలి?

పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచాదారాలని అరటి పండుతో జత చేర్చి కొబ్బరి నీరు కావలసినంత కలిపి చేసేది పంచామృతము. పాలు, పెరుగు, నెయ్యి,ఈ మూడు ఒక్కటి గానే లెక్కిన్చుకోవాలి.

### ఈ ఏడుగురు చిరంజీవులు


అశ్వద్ధామ, బలి చక్రవర్తి, వ్యాసుడు, హనుమం తుడు, విభీషణుడు, క్రుపాచార్యులు, పరుషు రాముడు, ఈ ఏడుగురు చిరంజీవులు.

నిత్యం వీరిని స్మరించడం వల్ల ఆనందంగా వందేళ్ళు జీవిస్తారు. ఎనిమిదో వానిగా మార్కండేయున్ని స్మరిం చడం ద్వారా మృత్యు భయం వీడిపోతుంది.

# ధర్మజిజ్ఞాస

## తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలంటారు కదా! మరి దేవుళ్లకి ఈ పూజలూ వ్రతాలూ ఎందుకు? తలిదండ్రులకి రోజూ నమస్కరిస్తే చాలుగా?!

భగవంతుడి పేరిట పూజలూ వ్రతాలూ చేస్తూ వాటిలో మునిగిపోయి వయసులో పెద్ద అయిన తల్లిదండ్రులకి సకాలంలో భోజనం పెట్టని పక్షంలో, అలాగే తలిదండ్రుల్ని సక్రమంగా గౌరవించని



పక్షంలో ఈ వ్రతాలూ, పూజలూ వ్యర్థమే అని చెప్పడం వాళ్లని ప్రత్యక్ష దైవాలనడంలోని అంతరార్థం. తిండి తినని పక్షంలో వ్యాధి వికటించే పరిస్థితిలో తల్లిగాని తండ్రిగాని ఉంటే వాళ్లకి ప్రత్యేకమైన వంటని చేయించి ఆబ్దికం నాడైనా సరే మరో ప్రదేశంలో భుజింప చెయ్యాలని ధర్మశాస్త్రం నిశ్చయించి చెప్పింది.

### ఏకలవ్యుని విషయంలో ద్రోణుడు ఎందుకలా చేశాడు?

ఏకలవ్యుడు ఒక ఆటవిక జాతి యువకుడు. ద్రోణాచార్యుని వద్ద విలువిద్యను అభ్యసించాలన్న తన కోరికను ద్రోణుడికి తెలియచేసాడు. కొన్ని కారణాల వల్ల ద్రోణుడు అతని కోరికను తిరస్కరించాడు. దాంతో ఏకలవ్యుడు బంకమట్టితో ద్రోణుని విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుని స్వాధ్యయనం ప్రారంభించాడు. ఎంతో దీక్షతో విలువిద్యను అభ్యసించిన ఏకలవ్యుడు అర్జునునితో సమానంగా నైపుణ్యాన్ని సంపాదించాడు. ఒకసారి విలువిద్య సాధనకు అర్జునుడు, ద్రోణుడు తదితరులు అడవికి వేట కుక్కలను తీసుకువెళ్లారు. అందులోని ఒక కుక్క ఏకలవ్యుడు ఉన్న ప్రదేశానికి వెళ్లింది. కొత్తవేషధారణతో ఏకలవ్యుడు కనిపించేసరికి గట్టిగా అరిచింది. కుక్క అరుపుకు చిరాకు కలిగిన ఏకలవ్యుడు ఆ కుక్క నోరు తెరచి. తిరిగి మూసుకునే వ్యవధిలో దాని నోటిలోనికి 7 బాణాలు వేసాడు. తరువాత ఆ కుక్క అత్యంత దయనీయంగా అర్జునునికి కనిపించింది.

విచారించగా ఆ ప్రాంతంలో ఏకలవ్యుడు అనే అతను విలువిద్య నేర్చుకుంటున్నాడని తెలిసింది. ద్రోణాచార్యులు ఏకలవ్యుడిని చూడటానికి వెళ్లారు. ఏకలవ్యుడు తన గురువు గారికి ఘనంగా స్వాగతం పలికాడు. ఏకలవ్యుడి విలువిద్య చూసి ఎంతో సంతోషించారు. అయితే, విలువిద్యలో ఎంతో నైపుణ్యం ఉండి కూడా ధర్మాదర్మ విచక్షణ లేకుండా తనను చూసి అరచింది అనే చిన్న కారణానికి దాని నోట్లోకి బాణాలు వేసి మూగజీవం మీద తన నైపుణ్యాన్ని ప్రదర్శించిన ఏకలవ్యుడి వల్ల లోకానికి, ప్రజలకు ప్రమాదం ఏర్పడుతుందని భావించిన ద్రోణుడు, రాబోయే ప్రమాదాలను ముందే నివారించటానికి ఏకలవ్యుని కుడిచేతి బొటన వేలుని దక్షిణగా ఇమ్మని అడిగాడు. గురువు పట్ల ఎనలేని భక్తి ప్రపత్తులు గల ఏకలవ్యుడు తన భవిష్యత్తు గురించి ఏమాత్రం ఆలోచించక, తన కుడిచేతి బొటనవేలుని కోసి గురు దక్షిణగా సమర్పించాడు.

ద్రోణుడు ఆశించినట్లుగానే ఏకలవ్యుడు ఇక తన విలువిద్యను ప్రదర్శించ లేక పోయాడు.

# అన్నీ ఆయన కోసమే..


ఇస్లాం వెలుగు

మానవుడు ఈ ప్రపంచంలో అనేక వాటిని ప్రేమిస్తాడు. కొన్నింటిని చాలా ప్రియమైనవిగా భావిస్తాడు. తల్లిదండ్రుల్ని, భార్యాబిడ్డల్ని, బంధుమిత్రుల్ని ప్రేమిస్తాడు. తనఇంటిని, తన ఊరును, తన దేశాన్ని, తన జీవనసామగ్రిని, పెంపుడు జంతువుల్ని, కొన్ని వస్తువుల్ని, కొన్ని జ్ఞాపకాలను ప్రేమిస్తాడు. ఇది మానవ సహజం. ఆయా పరిధుల్లో ధర్మసమ్మతం. అయితే ఇవన్నీ దేవుని ప్రేమకు, ఆయన ప్రవక్తపై ప్రేమకు లోబడి ఉండాలి. దీన్నే ఈమాన్ (విశ్వాసం) అంటారు. దీని ప్రత్యేకత ఏమిటంటే, ఎప్పుడైనా ఈ రెండింటి మధ్య ఎదురుబొదురు వ్యవహారం సంభవిస్తే..

దేవుడు, దేవుని ప్రవక్త ప్రేమ మాత్రమే ఆధిక్యం పొందాలి. మిగతా ప్రేమలన్నీ తరువాతనే.ఒక వ్యక్తి దేవుని ప్రేమలో నిమగ్నమైనప్పుడు, దైవస్మరణ, చింతనలో లీనమైనప్పుడు, ఆరాధనలో, సేవలో రేయింబవళ్ళు గడినప్పుడు, కృతజ్ఞతా భావంతో అతని ఆత్మ తన్మయత్వం చెందుతున్నప్పుడు, దైవ మార్గంలో కష్టాలు, కడగండ్లు భరిస్తున్నప్పుడు దేవుని కరుణా కటాక్ష వీక్షణాలు అతనిపై ప్రసరిస్తాయి.

దైవం అతణ్ణి తన ప్రత్యేక అనుగ్రహానికి పాత్రుణ్ణి చేస్తాడు. ఈవిధంగా ఒక బలహీనుడైన మనిషి తన చిరు ప్రయత్నంతో దేవుని ప్రేమను పొందగలుగుతాడు. ఆయన కారుణ్యం అతనిపై కుండపోతగా వర్షిస్తుంది. అంటే సర్వకాల సర్వావస్థల్లో దైవ ప్రేమ, దైవప్రవక్త ప్రేమ ఉచ్ఛ్వాస నిశ్వాసలుగా ఉండాలి. ఏపని చేసినా, చేయక పోయినా దైవ ప్రేమ కోసం మాత్రమే కావాలి. ప్రవక్తమహనీయుల వారు ఇలా చెప్పారు. 'ఎవరైతే అల్లాహ్ కొరకే ప్రేమిస్తారో, అల్లాహ్ కొరకే ద్వేషిస్తారో, ఇచ్చినా ఆయన కోసమే, ఇవ్వకున్నా, నిరాకరించినా ఆయన కోసమే చేస్తారో అలాంటి వారు తమ విశ్వాసాన్ని పరిపూర్ణం చేసుకున్న వారవుతారు'.అంటే, మానవ సంబంధాలు కూడా దేవుని ప్రేమ బద్ధమై ఉండాలి. ఎటువంటి ప్రాపంచిక ప్రయోజనాలు కాని, భౌతిక అవసరాలు కాని వీటికి ప్రేరణ కాకూడదు.

ఎవరిపట్లనైనా ప్రేమానురాగాలు కలిగి ఉన్నామంటే, లేక ఎవరితోనైనా విభేధిస్తున్నామంటే దైవ సంతోషమే దానికి పునాది కావాలి. ఎవరికైనా ఏదైనా ఇచ్చినా అది కూడా దైవం కోసమే కావాలి. ఒక నిరుపేదకు ఫలానా సాయం చేయడం వల్ల దేవుడు నన్ను ప్రేమిస్తాడు అన్నభావనే పునాదిగా



ఉండాలి. ఎంతగొప్ప పని చేసినా, ఎంతమంచి పని చేసినా దైవ ప్రసన్నత కోసం మాత్రమే చేయాలి. దాని వెనుక మరే ప్రయోజనమూ ఉండకూడదు. ఏదో ఆశించి చేయకూడదు. నలుగురూ చూడాలని, తనను పొగడాలని ప్రదర్శనా బుద్ధితో చేస్తే అది ఎంత గొప్ప సత్కార్యమైనా బూడిదలో పోసిన పన్నీరే.

# విధేయత లేని ప్రార్థనలు అర్థరహితం

ప్రవాహం లాంటి ప్రార్థనా ధాటి కొందరిది. అంతటి ఆత్మీయావేశం వారి నిజ జీవితంలో ఉంటుందా అంటే అనుమానమే. అద్భుతమైన పదాలు ఏరి కూర్చిన పూదండ మరికొందరి ప్రార్థన. ఆ ఆత్మీయ సౌందర్యం వారి విశ్వాస జీవితంలో మాత్రమే కనిపించదు.. నవరసాలూ గొంతులోనే పలికిస్తూ సాగే ఏక పాత్రాభినయం మరికొందరి ప్రార్థన. కాని వారి విశ్వాస జీవితం నిండా నీరసమే, నటనే. దేవునితోనే నేరుగా సంభాషించే మహిమానందకరమైన సాధనంగా దేవుడే మనకిచ్చిన 'ప్రార్థన' అనే ఆరాధనా మాధ్యమం తాలూకు సరికొత్త రూపాలివి. ప్రార్థనాశక్తిని తక్కువచేసే ప్రయత్నం కానే కాదిది.

'విశ్వాసికి ప్రార్థన ప్రాణవాయువు'. ప్రార్థన సర్వస్వమే, కాని మన క్రియలకు ప్రత్యామ్నాయం కాదు. ఐగుప్తు దాస్య విముక్తి నాటి రాత్రి మోషే వెంబడి నడిచిన లక్షలాది మంది ఇశ్రాయేలీయులు తమ త్రోవలో ముందుకు సాగకుండా అడ్డుపడ్డ ఎర్ర సముద్రాన్ని, వెనక తరుముకొస్తున్న ఫరో సైన్యాన్ని చూసి భయపడి 'ఐగుప్తులో మాకు సమాధులు లేవని మమ్మల్నిక్కడికి తెచ్చావా?' అంటూ మోషే మీద విరుచుకుపడగా, వారికి భయపడి మోషే దేవుణ్ణి ప్రార్థిస్తుండగా, ఇది ప్రార్థించే సమయమా? అని గద్దిస్తూ,'నీ చేతిలోని కర్రతో సముద్రాన్ని కొట్టి, అదిచ్చే దారిలో ముందుకు సాగిపో!!' అన్నాడు దేవుడు (నిర్గమ 14:13–16). దేవుని ఆజ్ఞలకు విధేయులవడానికన్నా ప్రార్థించడానికే ప్రాధాన్యతనిచ్చే వారికి దేవుడు వేసే మొట్టికాయ ఇది.



ప్రార్థన గొప్పది కాని దేవుని పట్ల, దేవుని ఆజ్ఞలపట్ల మన 'విధేయత' మరెంతో గొప్పది. క్రియలు లేని, దేవుని పట్ల విధేయత లేని ప్రార్థన అర్థరహితమైనది. యెరికో తర్వాత 'హాయి' పట్టణంలో ఇశ్రాయేలీయులు ఓడినప్పుడు మొహం చెల్లక ప్రార్థిస్తున్న యెహోషువను, ఓటమికి కారణమైన పాపం ఎక్కడుందో తెలుసుకోకుండా ప్రార్థన ఎందుకు చేస్తున్నావని దేవుడు నిలదీశాడు (యెహోషువ 7:10). అపుడు ఆకాను అనే వ్యక్తి చేసిన అవిధేయతా పాపం బట్టబయలై, ప్రాయశ్చిత్తం కూడా జరిగింది. 'నీవు బలిపీఠం మీద అర్పణ చెల్లిస్తున్నపుడు, ఎవరితోనైనా నీకు విరోధమున్నదని గుర్తొస్తే, అర్పణనొదిలేసి వెళ్లి ముందు సమాధానపడాలి' అన్న యేసుక్రీస్తు ఆదేశం కొత్తనిబంధనకాలపు మన ప్రార్థనలను సరికొత్తగా నిర్వచిస్తోంది (మత్తయి 5:23,24). ప్రార్థనకన్నా, అర్పణకన్నా నిర్దోషమైన హృదయానికే దేవుడు విలువనిస్తాడు.

# లాస్యనందిత రోడ్డు ప్రమాదం

## టిప్పర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్న పోలీసులు

హైదరాబాద్,మార్చి1(వెలుతురు): కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదం కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. గత నెల 23వ తేదీ తెల్లవారుజామున పటాన్‌చెరు సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో లాస్య ప్రయాణిస్తున్న కారు రోడ్డు పక్కన ఉన్న రెయిలింగ్‌ను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన లాస్య.. ఘటనా స్థలంలోనే మృతి చెందారు. అయితే, ఆమె ప్రయాణిస్తున్న కారు ముందుగా టిప్పర్‌ను ఢీకొని ఆ తర్వాత రోడ్డు పక్కన ఉన్న రెయిలింగ్‌ను ఢీకొన్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. తాజాగా, ఓఆర్ఆర్‌పై ఆమె వాహనాన్ని ఢీకొన్న టిప్పర్‌ను పటాన్‌చెరు పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలిలో రికార్డయిన సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఆ టిప్పర్‌ను గుర్తించి, సీజ్ చేశారు. దానిని నడిపిన డ్రైవర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లాస్య కారును ఆమె పీఏ ఆకాశ్.. నిద్రమత్తులో నడిపినట్టు తెలుస్తుంది. ముందుగా టిప్పర్.. కారును ఢకొందా లేదా కారు టిప్పర్‌ను వెనక నుంచి ఢకొ?ట్టడం వల్ల ప్రమాదం జరిగిందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు లోతుగా విచారిస్తున్నట్లు తెలుస్తుంది.

# వైసీపీ కార్యకర్తల అధికార మదం

## గిరిజన మహిళను ట్రాక్టర్‌తో గుద్ది చంపటం దుర్మార్గం

## టీడీపీ ఏపీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి,మార్చి1(వెలుతురు): ఆఖరి రోజుల్లోనూ వైసీపీ కార్యకర్తల అధికార మదం తగ్గడం లేదని టీడీపీ ఏపీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... పల్నాడు జిల్లా రెంటచింతల మండలం మల్లవరంలో బాణావత్




సామిని అనే గిరిజన మహిళను ట్రాక్టర్‌తో గుద్ది చంపటం దుర్మార్గమని చెప్పారు. తాగడానికి గుక్కెడు నీళ్లు అడిగితే ప్రాణాలు తీశారంటే జగన్ పాలన రాతియుగం కాక మరేంటి? అని ప్రశ్నించారు. తాగే నీళ్ల దగ్గర కూడా పార్టీల పేరుతో పక్షపాతం చూపించటం దౌర్భాగ్యమన్నారు. పార్టీలు చూడం, కులం చూడం అంటూ డబ్బాలు కొట్టిన జగన్ రెడ్డి దీనికి ఏం సమాధానం చెబుతారు? అని నిలదీశారు. నా ఎస్సీ, ఎస్టీ అంటున్న జగన్ రెడ్డికి వారిపై జరుగుతున్న మారణకాండ కనిపించటం లేదా? అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్బలంతోనే పల్నాడులో వైసీపీ కార్యకర్తలు కిరాతకంగా ప్రవర్తిస్తున్నారని విరుచుకుపడ్డారు. సామిని బాయిని చంపిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరో 50 రోజుల్లో టీడీపీ -జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పుడు అధికారమదంతో అరాచకం చేస్తున్న వారందరకి రాబోయే ఎన్నికల్లో బడితే పూజ ఖాయమని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# జగన్ విద్వేషానికి ఎంతమంది బలికావాలి

## అక్రమ కేసులతో నా కుమారుడని వేధించారు: ప్రత్తిపాటి

అమరావతి,మార్చి1(వెలుతురు): గద్దె దిగే సమయంలో కూడా జగన్ తన విధ్వంసం విద్వేషాన్ని కొనసాగిస్తున్నారని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 'నిన్న.. నా కుమారుడు శరత్ ను 16 గంటల పాటు గుర్తు తెలియని ప్రాంతాల్లో తిప్పారు. రాజకీయంగా ప్రజాక్షేత్రంలో నన్ను ఎదుర్కోలేక.. అక్రమ కేసులు పెట్టి నా కుమారుడిని అరెస్టు చేసి నన్ను నైతికంగా ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. బెదిరింపులకు భయపడేది లేదు. నేను న్యాయాన్ని, ధర్మాన్ని నమ్ముకున్నా. అరాచకం అకృత్యాలు నమ్ముకున్న జగన్‌ను అవే తొక్కిపెట్టడతాయి. ఏపీ స్టేట్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ఎవరి ఆదీనంలో ఉంది? ప్రతిపక్షాలపై కక్ష సాధింపు కోసమేనా ప్రభుత్వానికి సంబంధం లేకుండా రెవెన్యూ ఇంటెలిజెన్స్ సృష్టించింది? డీఆర్ఐ ఇప్పటివరకు పెట్టిన కేసులన్నీ



తెలుగుదేశం నేతలపైనే. తెలుగుదేశం జనసేన సభలు విజయవంతం అవుతుండటంతో వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు డీఆర్ఐ అక్రమ కేసుల్ని తెరపైకి తెస్తోంది. చెల్లికే అన్నపై నమ్మకం లేకుంటే, ఇక మాలాంటి వాళ్ల పరిస్థితి ఏంటి? ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదానికి.. నా కుమారుడిపై పెట్టిన కేసే నిదర్శనం. వ్యవస్థల్ని విచ్ఛిన్నం చేసి.. తన వికృత చేష్టలకు ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకుంటున్నాడు. జగన్ రెడ్డి చేస్తున్న కుట్రలు, కుతంత్రాలు తెలుగుదేశం పార్టీ, నా ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవు' అని ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు.

# మళ్లీ జగనే సిఎంగా ప్రమాణం

## ఇటు సూర్యుడు అటు పొడిచినా జరిగేది అదే: కొడాలి నాని

గుడివాడ,మార్చి1(వెలుతురు): సూర్యుడు పడమర ఉదయించిన సరే సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ప్రమాణస్వీకారం చేస్తారని మాజీ మంత్రి కొడాలి నాని అన్నారు. శుక్రవారం ఎన్నికల ఫలితాలపై మాజీ మంత్రి కొడాలి నాని జోస్యం చెప్పారు. 'మే నెలాఖరున సీఎంగా జగన్ ప్రమాణస్వీకారం చేయకుండా ఆపగలిగేవారు రాష్ట్రంలో లేరు. చంద్రబాబు.. పవన్.. సోనియా ఎంతమంది కలిసి వచ్చినా సరే. సీఎం జగన్‌ను అధికారం నుండి దింపగలిగే శక్తి సామర్థ్యాలు ఎవరికి లేవు. నవ్వుతూ జైలుకెళ్ళిన సీఎం జగన్. 16 నెలల తర్వాత కూడా అదే చిరునవ్వుతో బయటకు వచ్చాడని గుర్తు చేశారు. సీఎం జగన్ ముఖంలో నవ్వు తప్ప మరొకటి కనిపించదు. మాడు ముఖం, చించుకోవడం, ఫ్రస్టేషన్, గంతులు వేయడం ఇది ప్రతిపక్షాల తీరు. ఇలాంటి సైకోలందరూ కలిసి సీఎం జగన్‌ను వేధిస్తున్నారు. 58 నెలల పాలనలో ఆర్థిక సమస్యలు తలెత్తినా.. కరోనా ఇబ్బందులు వచ్చినా. ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా జగన్ పాలించాడు. అదే చంద్రబాబు అయితే ఇంట్లో పడుకొని.. కరోనా కష్టాలతో ప్రజలను పస్తులుంచేవాడు' అని కొడాలి నాని అన్నారు.

# ఎయిర్‌ఫోర్స్ విమానంలో సాంకేతిక లోపం

## రెండుగంటలపాటు ఆకాశంలో చక్కర్లు

హైదరాబాద్,మార్చి1(వెలుతురు): నగరంలో షాకింగ్ పరిణామం చోటుచేసుకుంది. టెక్నికల్ సమస్య తలెత్తడంతో ఓ విమానం ల్యాండింగ్ సంక్లిష్టంగా మారింది. అయితే దాదాపు అరగంట ఉత్కంఠ తర్వాత విమానం సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. బేగంపేట విమానాశ్రయం పరిసరాల్లో దాదాపు అరగంటపాటు చక్కర్లు కొట్టిన తర్వాత సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానానికి ఈ పరిస్థితి ఎదురైంది. విమానం పైలెట్లు ఎమర్జెన్సీ ల్యాండింగ్ కోసం విశ్వప్రయత్నాలు చేసి చివరికి విజయవంత మయ్యారు. కాగా ల్యాండింగ్ కోసం ప్రయత్నిస్తుండగా టైర్లలో ఈ సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో ఫ్లైట్ ల్యాండింగ్ విషయంలో కొద్దిసేపు ఉత్కంఠ కొనసాగుతోంది.

# మేడిగడ్డపై ఇంతకాలం నిజాలు దాచారు

## మంత్రి ఉత్తమ్ కుమార్ ఆగ్రహం

హైదరాబాద్,మార్చి1(వెలుతురు): మేడిగడ్డ విషయంలో భారాస తీరు హాస్యాస్పదమని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. 'మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై సత్వర విచారణ జరగాలి. ప్రాజెక్టుల విషయంలో గత ప్రభుత్వం భారీ తప్పులు చేసింది. కమిషన్ల కోసం రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టింది. కొన్ని రిపోర్టులను ప్రభుత్వం ఇవ్వలేదని ఎన్డీఎస్ఏ పేర్కొంది. విజిలెన్స్ నివేదికపై న్యాయసలహా తీసుకుని కేసులు నమోదు చేస్తాం' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.చలో మేడిగడ్డ బయలుదేరిన బీఆర్ఎస్ కాన్వాయ్‌లోని ఓ బస్సు టైర్ పగడంతో చిన్న అపశృతి చోటు చేసుకుంది. ఈ ఘటనపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్



ఎమ్మెల్యేలు వెళ్తున్న బస్సు టైర్ పగిలింది అని చూశా. కారు టైర్లు అన్నీ మిగిలిపోయాయి. ఇక షెడ్డుకు పోవాల్సిందే' అంటూ మంత్రి సెటైరికల్ కామెంట్స్ చేశారు. 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ కుంగిపోయిందని.. తాము అధికారంలోకి వచ్చేవరకు కేసీఆర్ నోరు మెదపలేదన్నారు. నల్లగొండ సభలో ఏం మాట్లాడలని కేసీఆర్ వెళ్లారని ప్రశ్నించారు. తెలంగాణని నాశనం చేసి మళ్ళీ ఇష్టా రాజ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలే దన్నారు. మేడిగడ్డపై ఎన్‌డీఎస్ఏకు పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. మేడిగడ్డ దగ్గరకి బ్యారేజీ తరలించేందుకే తుమ్మిడిహెట్టి దగ్గర నీటి లభ్యత తక్కువ అని కేసీఆర్ చెప్పారని.. సీడబ్ల్యూసీ చెప్పిందని కేసీఆర్ అబద్ధం చెప్పారని కేంద్రం చెప్తోందని అన్నారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక త్వరలో వస్తుందని.. బాధ్యుల పేర్లతో సహా నివేదిక వస్తుందని తెలిపారు. నివేదిక అనుగుణంగా బాధ్యులపై చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

## సీబీఐ కేసులో అప్రూవర్‌గా మారిన మాగుంట రాఘవ

న్యూఢిల్లీ,మార్చి1(వెలుతురు): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మాగుంట రాఘవ సీబీఐ కేసులో అప్రూవర్ గా మారారు. ఈడీ కేసులో ఇప్పటికే మాగుంట రాఘవ అప్రూవర్ గా మారగా తాజాగా సీబీఐ కేసులోనూ అప్రూవర్ గా మారడానికి రాఘవ చేసుకున్న దరఖాస్తును తాజాగా రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కీలకంగా వ్యవహరించిన దినేశ్ అరోరా, శరత్ చంద్రారెడ్డి ఇప్పటికే అప్రూవర్లుగా మారగా తాజాగా మాగుంట రాఘవ సైతం అప్రూవర్ గా మారడంతో ఈ కేసుపై మరింత ఉత్కంఠ పెరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే కవితకు సీబీఐ నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలో రాఘవులు అప్రూవర్ గా మారడం సంచలనంగా మారింది. ఢిల్లీ ఈ కుంభకోణంలో మాగుంట పాత్ర ఉన్నట్లు ఇప్పటికే దాఖలు చేసిన చార్జిషీట్లు, పలువురి రిమాండ్ అప్లికేషన్లలో ఈడీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేతలకు రూ.100 కోట్ల మేర సౌత్ గ్రూపు ముడుపులు చెల్లించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఈ సౌత్ గ్రూపులో మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన కుమారుడు రాఘవ్ మాగుంట, కవిత, అరబిందో ఫార్మా సంస్థ డైరెక్టర్ శరత్‌చంద్రారెడ్డి భాగస్వాములుగా



ఉన్నారని చెబుతోంది. సమీర్ మహేంద్రుకు చెందిన ఇండోస్పిరిట్స్ కంపెనీలో రాఘవ్‌కు 32.5 శాతం వాటాలు ఉన్నాయని ఈడీ గుర్తించింది. మద్యం విధానం రూపకల్పనలో భాగంగా జరిగిన పలు సమావేశాల్లో మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నట్లు ఆధారాలు సేకరించింది. ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో కూడా సమావేశాలు జరిగాయని, వాటికి అరుణ్ పి÷-ల్లై, కవిత మాజీ ఆడిటర్ బుచ్చిబాబు హాజరైనట్లు పేర్కొంది. ఆయన నివాసంలో ఈడీ, సీబీఐ సోదాలు కూడా నిర్వహించాయి. ఆయా హోటళ్లలో జరిగిన సమావేశాలు, రూపకల్పనలో భాగస్వామ్యం, సౌత్ గ్రూపు వ్యవహారాలు, ఇతర నిందితులతో సంబంధాలు, ముడుపుల చెల్లింపు, నగదు లావాదేవీలపై ఈడీ ప్రశ్నించింది. గతంలో చాలా కాలం పాటు ఈడీ కేసులో జైల్లో ఉన్నారు మాగుంట రాఘవ్ రెడ్డి. మాగుంట శ్రీనివాసులరెడ్డికి వైఎస్ జగన్ టిక్కెట్ నిరాకరించడం.. పార్టీ వ్యవహారాల్లో పట్టించుకోకపోవడంతో ఆయన ఇటీవల వైసీపీకి రాజీనామా చేశారు. టీడీపీలో చేరే అవకాశం ఉంది. మాగుంట రాఘవరెడ్డి ఈ సారి ఎంపీ ఎన్నికల్లో పోటీ చేస్తారని ఆయన చెబుతున్నారు. అయితే ఇంత వరకూ చంద్రబాబునాయుడ్ని కలవలేదు. గతంలో కాంగ్రెస్ లో ఉండేవారు.. తర్వాత టీడీపీలో చేరారు. ఓ సారి టీడీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు . తర్వాత వైసీపీలో చేరి ఎంపీ అయ్యారు. మాగుంట కుటుంబం చాలా కాలం రాజకీయాల్లో ఉన్నా.. వారిపై ఎప్పుడూ స్కాం ఆరోపణలు రాలేదు. కానీ ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు మాత్రం మెడకు చుట్టుకుంది. మాగుంట కుటుంబానికి పెద్ద ఎత్తున మద్యం కంపెనీలు ఉన్నాయి.

# మారీచులతో యుద్ధం చేస్తున్నా...

## పేదలకు అంతర్జాతీయస్థాయి విద్యకోసం తపన

## ఇంగ్లీష్ మీడియంతో పెద్ద చదువులు చదవాలని కోరిక

## జగన్ ఒక్కడు లేకుంటే పేదల చదువలే ఆగిపోతాయి

## కృష్ణాజిల్లా పామర్రులో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన

## జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల

విజయవాడ,మార్చి1(వెలుతురు): ఏపీ అభివృద్ధి కోసం పనిచేస్తుంటే కొందరు వెనక్కి లాగాలని చూస్తున్నారని సీఎం జగన్ ఆరోపించారు. అలాంటి మారీచులతో తానూ యుద్ధం చేస్తున్నానని తెలిపారు. జగన్ అనే వ్యక్తి ఒక్కడు తప్పుకుంటే.. పేదలకు ఇచ్చే పథకాలన్నీ నీరుగారిపోతాయని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ చెప్పే అబద్దాలను ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రతి ఇంటికి కేజీ బంగారం, బెంజి కార్లు ఇస్తామని కూడా ప్రచారం చేస్తారన్నారు. ఇలాంటి కల్లబొల్లి మాటలు నమ్మవద్దని, పేదలకోసం పనిచేసిన తనను గుర్తుపెట్టు కోవాలని సీఎం జగన్ కోరారు. జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రులో పర్యటించారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో సీఎం పాల్గొని నిధులు విడుదలచేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న 9.44 లక్షల మంది విద్యార్థులకు సంబంధించి జగనన్న విద్యా దీవెన కింద 708.68 కోట్ల రూపాయల నిధులను జగన్ విడుదల చేశారు. సీఎం జగన్ పామర్రులో బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ అకౌంట్ లో పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ జమ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఎం జగన్ మాట్లాడారు. జగనన్న విద్యా దీవెన' పథకం కింద అక్టోబరు-డిసెంబరు 2023 త్రైమాసికానికి సంబంధించి నిధులను బటన్ నొక్కి విడుదల చేశారు. మీ చిక్కటి చిరునవ్వుల మధ్య, ఈ చెరగని ప్రేమానురాగాల మధ్య, దేవుడి దయతో, ప్రజలందరి చల్లని దీవెనలతో ఈరోజు మరో మంచి కార్యక్రమం పామర్రు నుంచి చేస్తున్నానని అన్నారు. ఈరోజు మనం చేసే ఈ మంచి కార్యక్రమం, తరతరాల పేదరికం సంకెళ్లను తెంపేసి, చదువులనే సంపదతో పెద్ద చదువుల పునాదుల మీద ఆకాశమే హద్దుగా పేదింటి పిల్లలు ఎదిగేందుకు ఉపయోగపడే ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. పెద్ద చదువులు చదువుకుంటున్న పేదింటి పిల్లల వారి పూర్తి ఫీజులు, పూర్తి డబ్బు మొత్తాన్ని వంద శాతం ఫీజును ఆ పిల్లల తల్లులకే ఇచ్చి, తల్లులే ఆ ఫీజులు కాలేజీలకు కట్టే ఈ జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని గత 57 నెలలుగా క్రమం తప్పకుండా ప్రతి త్రైమాసికం అయిపోయిన వెంటనే ఆ తల్లులకు జమ చేస్తూ జగనన్న విద్యా దీవెన కొనసాగిస్తూ వచ్చామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చదువులు చదువుతున్న పిల్లలు 9.45 లక్షల మంది పిల్లలకు.. మొత్తం పిల్లల సంఖ్యలో ఏకంగా 93 శాతం మందికి జగనన్న విద్యా దీవెన ద్వారా మంచి చేస్తూ పిల్లల పూర్తి ఫీజును మీ జగనన్న ప్రభుత్వమే కడుతోందని అన్నారు. ఆలోచన చేయమని అడుగుతున్నా. గతానికి ఇప్పటికి మధ్య చిన్న తేడా చెబుతా. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకా ఎక్కువ మంది పిల్లలను చదివించాలి, వారు బాగుపడాలి, ఏ పేదవాడూ అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదని, అర్హత ప్రమాణాలను పెంచాం. ఇన్ కమ్ లిమిట్స్ పెంచాం. గతంలో లక్ష రూపాయలకు పరిమితమైన ఇన్ కమ్ లిమిట్ ను, ఎస్సీలకు 2 లక్షల దాకా పరిమితమై ఉండేది. మనం వచ్చిన తర్వాత ఏకంగా 2.5 లక్షలకు పెంచి ఈరోజు 93 శాతం మందికి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా మంచి చేయగలిగాం అని వివరించారు. గతంలో మాదిరిగా ఇంతే కడతాం, ఎక్కువ కట్టాల్సి వస్తే మీ ఆస్తులు అమ్ముకోండి, మీ చావు మీరు చావడం అనే విధానానికి పూర్తిగా స్వస్తి చెప్పాం. పిల్లల చదువుల కోసం ఏ తల్లిదండ్రులూ ఇబ్బంది పడే పరిస్థితి రాకూండా పూర్తి ఫీజును కట్టే కార్యక్రమాన్ని భుజస్కంధాలపై వేసుకున్నాం అని వివరించారు. విద్యాదీవెనే కాకుండా పిల్లలు ఇబ్బంది పడకూడదని, జగనన్న వసతి దీవెన కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రతి పాపకూ, బాబుకూ తల్లిదండ్రులకు మంచి చేసే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 57 నెలలుగా జరిపిస్తున్నాం.

అక్టోబర్, నవంబర్, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి పిల్లలకు ఖర్చు అయ్యే పూర్తి ఫీజు రీయింబ్స్ మెంట్ ను 9.45 లక్షల మందికి మేలు చేస్తూ నేరుగా బటన్ నొక్కి పిల్లల, తల్లుల జాయింట్ అకౌంటుకు ఏకంగా 708 కోట్లు నేరుగా పంపించడం జరుగుతుందన్నారు. జూలై నుంచి జూన్ దాకా ఉండే విద్యాసంవ త్సరం మొదట్లో, చివర్లోనూ ప్రతి ఏప్రిల్ లో ఒక వాయిదా మనం ఇస్తూ వస్తున్న జగనన్న వసతి దీవెన ద్వారా చెల్లించిన మొత్తం మరో రూ.4275 కోట్లు. ఈ ఏప్రిల్ లో వసతి దీవెన కింద విడుదల చేయనున్న మరో 1100 కోట్లు కలుపుకొంటే.. విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు పెట్టిన డబ్బు ఏకంగా రూ.18 వేల కోట్లు. లా కేవలం పెద్ద చదువులు చదువుతున్న పిల్లలు బాగుపడాలి, కుటుంబాలు బాగుపడాలి, పిల్లలకు మంచి జరగాలని ప్రతి అడుగూ వేస్తూ వచ్చాం. మనందరి ప్రభుత్వం ప్రతి స్థాయిలోనూ విద్యారంగంలో మార్పులు తీసుకొచ్చాం. ప్రాథమిక స్థాయి నుంచి పెద్ద చదువుల వరకు వివిధ పథకాల మీద 57 నెలల కాలంలోనే మనందరి ప్రభుత్వం చేసిన ఖర్చు కేవలం పథకాల మీదనే 73 వేల కోట్లు చేశామని వివరించారు. పేద కుటుంబాల్లో ప్రతి పాపా, ప్రతి బాబూ గొప్ప చదువులతో గొప్ప డిగ్రీలతో ఇంజనీర్లు గానూ, కలెక్టర్లుగానూ, డాక్టర్లుగానూ, పెద్ద పెద్ద కంపెనీల్లో సీఈవోలుగానూ వారంతా పెద్ద పెద్ద ఉద్యోగాలు చేయాలని ఆ కుటుంబాల తలరాతలన్నీ



మారాలని, భవిష్యత్ బాగుండాలని అడుగులు వేస్తూ వచ్చాం. ఇక్కడున్న ప్రతి తల్లిదండ్రులనూ, పిల్లలనూ ఈ కార్యక్రమం టీవీ ద్వారా చూస్తున్న ప్రతి తల్లిదండ్రినీ గమనించమని కోరుతున్నానని అన్నారు. గత 30 సంవత్సరాలు తీసుకుంటే, అప్పటికి, ఇప్పటికి తీసుకుంటే వస్తువులు, సేవలు, టెక్నాలజీ అయినా ఎంతగా మారిపోయాయో, మారుతూ వస్తున్నాయో ఇవన్నీ కూడా మనమంతా చూస్తున్నాం. కేవలం అక్షరాలు నేర్చుకోవడం మాత్రమే అనుకొనే చదువులు కాదు.. ఏదో ఒక డిగ్రీ తీసుకుంటే పర్వాలేదని అనుకొనే చదువులు కాదు.. ఈరోజు కావాల్సిన చదువులు క్వాలిటీ చదువులు.

ఇవాళ తరం రేపు భవిష్యత్ లో పోటీ ప్రపంచంలో నిలబడి గెలవగలిగే క్వాలిటీ చదువులు మన పిల్లలకు అవసరం. ఇంగ్లీషు మీడియం తెచ్చినందుకు మెచ్చుకోవాల్సింది పోయి.. ఒక చంద్రబాబుతో యుద్ధం చేయాల్సి వస్తోంది.. వీళ్లందరితో పాటు ఒక దత్తపుత్రుడితో కూడా యుద్ధం చేయాల్సి వస్తోంది. గవర్నమెంట్ బడులు మారాలని ఆరాటపడటం తప్పు. ఇంగ్లీషు మీడియం తేవాలని తపన పడటం తప్పు. ఇంత మందితో యుద్ధం చేయాల్సి వస్తోందన్నారు. వాళ్ల పిల్లలేమో ఇంగ్లీషుమీడియం చదవాలి, కానీ మన పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదవాడానికి మీ జగన్ అడుగులు వేస్తే మాత్రం తెలుగు భాష అంతరించి పోతుందని ఏకంగా యాగీ చేస్తూ మనమీద యుద్ధాన్ని ప్రకటిస్తున్నారు. పెత్తందార్లకు, పేదలకు మధ్య యుద్ధం, డబ్బులున్న వారికి ఒక చదువులు, డబ్బుల్లేని వారికి మరో చదువులుగా జరుగుతున్న యుద్ధం. మీ కష్టాలు మీ భావాలు తెలిసిన మీ అన్నగా మీ తరఫున ఒక విప్లవంగా, తిరుగుబాటుగా విద్యారంగంలో అనేక సంస్కరణలు, మార్పులు తీసుకొచ్చాం అని జగన్ వివరించారు. మొట్ట మొదటిసారిగా నాడునేడుతో స్కూళ్లన్నీ రూపురేఖలు మారుస్తూ, 6వ తరగతి నుంచి ప్రతి క్లాస్ రూములో ఐఎఫ్ పీ ప్యానెల్స్ తీసుకొస్తూ అడుగులు పడింది కూడా ఈ 57 నెలల కాలంలోనే అన్నారు. చదువుతున్న పిల్లల డిగ్రీలకు ప్రయోజనం ఉండేలా మొదటిసారి ఒక ముఖ్యమంత్రిగా పిల్లలు ఏం చదువుతున్నారు, కరిక్యులమ్ లో మార్పులు తీసుకురావాలి, భావి పౌరులుగా నిలబెట్టడానికి చదువుల్లో ఏమేం మార్పులు తీసుకురావాలన్న ఆలోచన చేసిన ముఖ్యమంత్రి కేవలం మీ అన్న మాత్రమేనని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడుతూ ఐబీ సర్టిఫికెట్లు చేతిలో పుచ్చుకొని హార్వర్డ్, ఎంఐటీ, ఎల్ ఎస్ సీ, ఎల్ బీఎస్ వంటి వర్సిటీల్లో అందుబాటులో ఉన్న కోర్సులు ఆన్ లైన్ లో సర్టిఫికెట్లను సొంతం చేసుకొని ఇంత క్వాల్గి÷డ్ పర్సనల్ గా బయటకు వచ్చి మరో 10-15 సంవత్సరాల్లో ఉద్యోగాలకు అప్లికేషన్ పెడితే మన పిల్లలకు ఉద్యోగాలు అంతర్జాతీయంగా పెద్ద పెద్ద మల్టీ నేషనల్ కంపెనీల్లో అందరికన్నా ముందుగా ఉంటారు. బతుకులు, తలరాతలు, భవిష్యత్తు మారుతుందన్నారు. ఈ రాష్ట్రంలో చంద్రబాబు చేసిన పరిపాలన వల్ల మంచి జరిగింది ఇదీ అన్నది ఒక్కటంటే ఒక్కటీ లేదు. గ్రామంలో, సామాజిక వర్గాలకు, అవ్వాతాతలకు, రైతన్నలకు, అక్కచెల్లెమ్మలు, చదువుకుంటున్న పిల్లలు, జాబుల కోసం వెతుక్కుంటున్న పిల్లలకు ఇది చేశానని చెప్పే పరిస్థితి లేదు. మారీచులతో యుద్ధం చేస్తున్నాం. మంచి చేయడానికి మీ బిడ్డ, మీ అన్న నాలుగు అడుగులు ముందుకేస్తే 8 అడుగులు వెనక్కు లాగాలన్న శక్తులతో యుద్ధం చేస్తున్నాం. వాళ్లు చేస్తున్న యుద్ధం కేవలం జగన్ తో కాదు. జగన్ అనే ఒక్కడు పక్కకు తప్పుకుంటే జరిగే నష్టం ఏమిటన్నది ప్రతి ఇంట్లో ప్రతి తల్లి, ప్రతి తండ్రి, ప్రతి పాప, పిల్లాడు ఆలోచన చేయాలని అన్నారు. జగన్ అనే ఒక్కడు పక్కకు పోతే పిల్లల చదువులు ఉండవు,

గవర్నమెంట్ బడుల్లో ఇంగ్లీషు మీడియం ఉండదు, 100 శాతం ఫీజు రీయింబర్స్ మెంట్ కథ దేవుడెరుగు. విద్యారంగం గాలికిపోతుంది. ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష, పేదవాడికి ఇంటికే మందులిస్తున్నది, వ్యవసాయం గాలికి ఎగిరిపోతుంది, రైతన్న పూర్తిగా చతికిలబడి పోతాడు, అక్కచెలలెమ్మల బతుకులు చిన్నాభిన్నం అవుతాయని హెచ్చరించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com